PRGI: APTEL/25/A2478



# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 366 గుంటూరు సోమవారం 28- 09 - 2026 పేజిలు : 4 వెల. 2/-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349, 9966880770

## భారత ఆర్థిక వ్యవస్థకు

# ప్రాణాంతకం




**క్రైం కౌంటర్ అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)** గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికలో ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం పెరుగుదల చూపిందంటూ మోడీ చెప్పుకున్న నమ్మశక్యంగాని కోతలు సద్దుమణగక ముందే- అమెరికా ముందు, ట్రంప్ పాలనా వ్యవస్థ ముందు సర్కారు సాగిలబడిందనే ఆరోపణ బండారం బట్టబయలు చేసింది. ఏకీకృత చెల్లింపుల మాధ్యమం (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్-యు.పి.ఐ)లో కొన్ని రకాల డిజిటల్ లావాదేవీలకు సంబంధించిన ఈ లొంగుబాటు మన ఆర్థిక నిర్వాహకుల మరగుజ్జుతనాన్ని బయటపెట్టింది. మోడీ సర్కారు బూటకత్వాన్ని వెల్లడించే అంశాల జాబితానే వుంది. అంకెల గారడీ మాట అటుంచి ఇక్కడ అర్థం చేసుకోవలసింది కోట్లాదిమంది సామాన్యుల జీవితానుభవం. భారత దేశ ఆర్థిక విధానం మూల సారాంశం ముమ్మాటికి స్వీయ విధ్వంసం వైపే సాగుతున్నది. యు.పి.ఐ లావాదేవీలపై వేసే చార్జి కేవలం 0.4 శాతం మాత్రమేనని ప్రభుత్వం బుకాయిస్తున్నది. అది కూడా సాధారణ వినియోగదారుల మీద కాదనీ, యు.పి.ఐ యాప్ ద్వారా చెల్లింపులు అందుకునే వ్యాపారుల మీదనేనని నమ్మబలుకుతున్నది.

**దాగని వాస్తవాలు?**

కాని ఇందుకు భిన్నమైన వాస్తవాల కథనం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. చార్జి చెల్లించే వారు కేవలం 0.4 శాతం మాత్రమేనని అంటున్నా అది విధించబడే లావాదేవీ రెండు వేలపైన వుంటే చాలు. ఇక్కడే అసలు మోసం వుంది. వినియోగదారుల నుంచి వ్యాపారులు అందుకునే మొత్తాలను బట్టి చూస్తే 66 శాతం ఈ చెల్లింపుల జాబితాలోకే వస్తారు. కనుక చార్జీలు విధించబడే లావాదేవీలలో అత్యధిక భాగానికి ఈ ప్రతిపాదనలకు వర్తిస్తుంది. చిన్న వ్యాపారులు లేదా చిల్లర దుకాణాదారులు ఈ చెల్లింపులు చేయనవసరమే లేదని ప్రభుత్వం అంటుంది కానీ నిజానికి లక్ష రూపాయల వ్యాపారమంటే రూ.3300 లావాదేవీగా వుంటుంది. ఆఖరుకు ఇరుగుపొరుగున వుండే చిన్న కిరాణా దుకాణంలో, టైలర్ షాపులో కూడా రోజువారీ రూ.5000 నుంచి 10 వేల రూపాయల దాకా వ్యాపారం జరుగుతుంది. కనుక వాస్తవ లెక్కల ప్రకారం చూస్తే చిన్న వ్యాపారాల్లో కూడా అత్యధిక భాగం ఈ నామకార్థపు చార్జి అనబడేదాన్ని మోయవలసి వుంటుంది. యు.పి.ఐ వంటి యాప్ ఒక్క భారత దేశంలోనే వుందని కూడా ప్రభుత్వం చెబుతున్నది. అందువల్ల బ్యాంకు ఖర్చుల కింద, సర్వర్లు ఉద్యోగుల ఖర్చుల కింద చాలా పెద్ద మొత్తం భరించవలసి వస్తుందని అంటున్నది. దాన్ని తట్టుకోవడం కోసం మాత్రమే ఈ కొద్దిపాటి ఫీజు వసూలు చేస్తున్నట్టు చెబుతున్నది.

**ఎవరిపై ఈ మోసం..?**

అయితే ప్రభుత్వ లెక్కల ప్రకారం చూస్తేనే గత ఏడాది బ్యాంకుల సమీకృత లాభం రూ.నాలుగు లక్షల కోట్లు. ఆఖరుకు యు.పి.ఐ ని నిర్వహించే ఎన్.సి.పి.ఐ అనే ప్రభుత్వ రంగ సంస్థకు కూడా 19 వేల కోట్ల లాభం, 7 వేల కోట్ల నిల్వ వచ్చింది. ఈ మిగులు నుంచి రిజర్వు బ్యాంకు కేంద్ర ప్రభుత్వానికి రూ.2.87 లక్షల కోట్ల చెల్లింపు చేసింది. పైగా యు.పి.ఐ తోపాటు డిజిటల్ లావాదేవీలకు ఉపయోగిస్తున్న మరో రెండు యాప్‌లు

02

# పల్నాడుకు ఫీవర్..!




- పడకేసిన పల్లెలు..
- ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిట

**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** పల్నాడు సీమను అంతుచిక్కని విషజ్వరాలు వణికిస్తున్నాయి. ఇటీవల తుఫాను, అల్పపీడన ప్రభావంతో కురిసిన ఎడతెరిపిలేని వర్షాలు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలను రోగాల మయంగా మార్చేశాయి. ఎటుచూసినా పారిశుద్ధ్య లోపం, గుంతల్లో నిల్వ ఉన్న మురుగునీరు, దోమల సైన్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా ప్రతి ఇంటా ఒక్కరైనా మంచాన పడటంతో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట మొదలుకొని చిలకలూరిపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మాచర్ల, వినుకొండ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తున్న ఈ వైరల్ ఫీవర్లతో కుటుంబాలకు కుటుంబాలే ఆసుపత్రుల పాలవుతున్నాయి.

**వైరస్ ముమ్మరం దాడి**

గత కొద్దిరోజులుగా వాతావరణంలో చోటుచేసుకుంటున్న విపరీతమైన మార్పులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పగటిపూట తీవ్రమైన ఉక్కపోత, ఎండ.. రాత్రి వేళల్లో వర్షం, చలిగాలులతో కూడిన ఉష్ణోగ్రతల వ్యత్యాసం వైరస్‌ల విజృంభణకు అనుకూలంగా మారింది. తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, తీవ్రమైన తలనొప్పి, కీళ్ల నొప్పులు, దగ్గు, గొంతునొప్పితో పాటు జలుబు లక్షణాలతో రోగులు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. సాధారణంగా వచ్చే జ్వరాలతో పాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లక్షణాలు కూడా కనిపిస్తుండటంతో జనం ఆందోళన చెందుతున్నారు. ప్లేట్‌లెట్లు వేగంగా పడిపోతుండటంతో బాధితులు ప్రైవేటు ల్యాబ్‌లు,

02

# దుర్గమ్మ దర్శనం @ 1000

- దసరా పిండుడుకు ఆఫీసర్లు సిద్ధం
- సామాన్య భక్తులకు కనకమ్మ కడు దూరం
- దుర్గగుడిపై ఒకే టిక్కెట్టు.. ఒకే దర్శనం
- లాబాల పంటకు దేవాదాయశాఖ యజ్ఞం

**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)** ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలకు ముస్తాబవుతోంది. అక్టోబరు 11 నుంచి 20 వరకు శరన్నవరాత్రి వేడుకలకు సిద్ధమవుతోంది. దసరా వచ్చిన ప్రతిసారి భక్తులపై భారాలు మోపే దిశగా అధికారుల చర్యలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా భవానీ ప్రత్యేక దర్శనం పేరుతో రూ. 1000 టికెట్ కొనుగోలు చేస్తే అంతరాలయ దర్శనం అంటూ ప్రకటనలు విడుదల చేస్తున్నారు. మిగిలిన టికెట్లన్నీ రద్దు చేసి ఒకే టికెట్ వెయ్యి రూపాయలుగా నిర్ణయించినట్లు చెబుతున్నారు. దీంతో సామాన్య, మధ్యతరగతి భక్తులకు అమ్మవారి దర్శనం మరింత భారం కానుంది. ఒక చిన్న కుటుంబం అమ్మవారిని దర్శించుకోవాలంటే 4 నుంచి 5 వేల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంటే విశేషమైన దసరా పర్వదినాల్లో అమ్మవారి దర్శనం చేసుకోకుండా అధికారుల తీసుకుంటున్న చర్యలపై భక్తజనం మండిపడుతోంది.

**అంతా సాఫీగా సాగుతున్నా**

ప్రస్తుతం రూ. 100, రూ.300, రూ.500 టికెట్ల దర్శనాలతోపాటు సర్వ దర్శనం ద్వారా భక్తులు అమ్మవారిని దర్శించు కుంటున్నారు. దసరా ఉత్సవాల్లో ప్రస్తుతం రూ. 500 టికెట్ కొనుగోలు చేసిన భక్తులకు అంతరాలయ ప్రవేశం కల్పిస్తున్నారు. అయితే దసరా ఉత్సవాల్లో వారిని కూడా బంగారు వాకిలికే పరిమితం చేస్తున్నారు. దీంతో ఈ టికెట్ కొనుగోలు చేసిన భక్తులు

02




గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# భారత ఆర్థిక వ్యవస్థకు ప్రాణాంతకం

అమెజాన్, గూగుల్ అనే రెండు బడా బహుళజాతి కంపెనీలకు చెందినవి. ఈ వినియోగదారులకు సంబంధించిన వాణిజ్య వివరాల డేటాను అమ్మడం ద్వారా వాటికి భారీ ప్రయోజనం సమకూరుతుంది. కనుక యుపిఐ లావాదేవీల మీద చార్జీలు విధించడం ఎందుకంటే అమెజాన్, గూగుల్ లకు పోటీ లేకుండా చేయడం కోసమే. కానీ నష్టపోయేదెవరంటే చిన్న వ్యాపారులు, భారతదేశంలో సాధారణ వినియోగదారులు మాత్రమే. ?కనుక ప్రభుత్వం ఎవరిని మూర్ఖులను చేయాలనుకుంటున్నది? ఉన్న చారిత్రిక సందర్భం నుంచి ఈ మొత్తం వివాదాన్ని విడదీసి చర్చించడం సాధ్యం కాని పని. 2016 నవంబరు 8న దురదృష్టకరమైన సాయంత్రం మోడీ ఒక్క చావుదెబ్బతో రూ.500, రూ.1000 పెద్ద నోట్లు రద్దు చేస్తున్నట్టు ప్రసంగంలో ప్రకటించారు. నల్లడబ్బు ఎలా చలామణి అవుతుందో ఏమాత్రం తెలియని వారు మాత్రమే, హిందీ సినిమాలలో వలె దిండు కవర్లలో, మట్టి కుండలలో, అలాగే పరుపుల కింద దాన్ని దాచిపెడతారని అనుకుంటారు. బహుశా మోడీ, ఆయన సలహాదారులు అలాగే భావించి వుంటారు. 2017-18 ఆర్‌బిఐ నివేదిక ప్రకారం చూస్తే నోట్ల రద్దుతో రూ.15.41 లక్షల కోట్ల డబ్బు రద్దయిపోయింది. అయితే అందులో 99.30 శాతం అంటే రూ.15.30 లక్షల కోట్లు మళ్లీ బ్యాంకింగు వ్యవస్థలోకి ప్రవేశించింది. అంటే మొదట చెప్పిన అంచనా ఎంత మూర్ఖమైందో తేలిపోయింది.

**యు.పి.ఐ నిజాలు ?**

సామాన్య ప్రజల విపరీత కడగండ్లు, వాటి పర్యవసానంగా పెల్లుబికిన ప్రజాగ్రహం ఫలితంగా ప్రభుత్వం యు.పి.ఐ యాప్‌ను ప్రారంభించక తప్పని పరిస్థితి ఏర్పడింది. నిజానికి ప్రధానమంత్రి స్వయంగా ప్రైవేట్ వాలెట్లను ప్రోత్సహిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇలా చేయక తప్పలేదు. రోజువారీ చిన్న చిన్న లావాదేవీలను డిజిటలైజ్ చేయడంలో యుపిఐ చేసిన దోహదం చాలా వుంది. ఇప్పుడు ఈ చార్జీల విధింపుతో డిజిటల్ వ్యాపార వాతావరణం విచ్ఛిన్నమయ్యే ముప్పు ఆవరించినట్టే. భారత ఆర్థిక వ్యవస్థ పతన దిశలో దిగజారడానికి నోట్ల రద్దు మొదటి వాక్యమైంది. నగదు లావాదేవీలతో యథాలాపంగా సాగే చిన్న వ్యాపార ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. సూక్ష్మ, చిన్న సంస్థల రంగం కకావికలు చేయబడింది. ప్రత్యేకించి చిన్న వ్యాపార రంగంలో అది భారీగా ఉద్యోగావకాశాలు బలితీసుకుంది. వాగాడంబరపు ప్రధాన మంత్రి, ఆయన వంధిమాగధ బృందాలు ఈ మరణాంతక స్వయంకృతాపరాధానికిగాను క్షమాపణ చెప్పాలని ఏ సమయంలోనూ అనుకోకపోవడం వేరే విషయం.?

**ఆందోళనల విస్ఫోటనం ?**

అలాంటి బుద్ధిహీనమైన విధానకర్తలే 7.8 శాతం జిడిపి పెరుగుదల గురించి గొప్పలు పోగలరు. కానీ వాస్తవం చాలా కఠోరంగా వుంది. 2026 ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం భారతదేశం అంతర్జాతీయంగా అసమానతలు అత్యంత ఎక్కువగా వున్న దేశాలలో ఒకటిగా వుంది. బాగా పైనున్న అధికాదాయపరులే మొత్తం ఆదాయంలో 58 శాతం సంపాదిస్తున్నారు. కాగా ఆదాయపరంగా జనాభాలో దిగువనున్న 58 శాతం మంది కేవలం 15 శాతం మాత్రమే పొందగలుగుతున్నారు. అంతర్జాతీయ ఆర్థిక పంపిణీలో అత్యధిక భారతీయులు కిందనున్న యాభై శాతంలోనే వుంటున్నారు. అదే విధంగా కేంద్రీకరణలో కూడా పైనున్న ఒకే ఒక్క శాతం మంది జాతీయ సంపదలో సుమారు 40 శాతం పొందుతున్నారు. పైనున్న పది శాతం జాతీయ సంపదలో 65 శాతం తీసేసుకుంటున్నారు. మిగిలిన తొంభై శాతం మంది కేవలం 6.4 శాతంతో సరిపెట్టుకుంటున్నారు. ఇంకా స్త్రీల పట్ల వివక్ష, శ్రామికుల అసమానతలు కూడా కలిపి చూస్తే ఈ అసమానతల చిత్రం ఇంకా పెద్దగా వుంటుంది. మహిళా శ్రామికుల భాగస్వామ్యం 15.7 శాతం దగ్గర స్తంభించిపోయింది. ఈ జెండర్ వ్యత్యాసం దిగ్భ్రాంతి గొల్పేదిగా వుంది. వేతన శ్రమ చేసేవారిలో పురుషులతో పోలిస్తే స్త్రీలు 61 శాతం మాత్రమే పొందగలుగుతున్నారు.? మొత్తం పనిచేసే వారిలో 94 శాతం అసంఘటిత రంగంలోనూ సాదాసీదా పనులలోనూ వున్నారు. అంటే అర్థమేమంటే శ్రామికుల సామాజిక భద్రత అత్యంత అధ్వాన్నంగా వుందన్నమాట.? ఏమైనా ప్రభుత్వం మాత్రం తమ కార్పొరేట్ క్రోనీలను సంతోషపెట్టడం కోసం అదే విషపూరిత విధానాలను కొనసాగిస్తున్నది. పన్ను రాయితీలు, బ్యాంకు రుణాల మాఫీతో ఆదాయం, సంపద పెంచుకోవడానికి, రక్షించడానికి తోడ్పడుతోంది. విద్య, వైద్యం వంటి సామాజిక రంగాలకు నిధులను పెద్ద ఎత్తున కోత పెడుతోంది. ఈ కారణంగా అత్యంత విస్తారమైన స్థాయిలో అలజడికి, ఆందోళనకు దారితీస్తోంది. కార్పొరేట్లనూ క్రోనీలను మోసే విధంగా వున్న ప్రస్తుత విధానాలను ఉపసంహరించుకోవడంలో ప్రభుత్వం విఫలమైనంత వరకూ మనం ఒక విస్ఫోటన దిశలో సాగడం తథ్యమనే చెప్పాలి.

# విద్యుత్ ఘాతంతో ఇద్దరి మృతి: బాధిత

## కుటుంబానికి 50 వేల ఆర్థిక సాయం అందించిన గుండ్రెడ్డి శివ



**చెరువు ఉప్పరపాలెం / పాతపట్నం/ బాపట్ల సెప్టెంబర్ 27 (క్రైం కౌంటర్):**ఆపదలో ఉన్నవారికి “నేనున్నానంటూ” అండగా నిలిచే దాతృత్వ హృదయుడు గుండ్రెడ్డి శివ మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఇటీవల చెరువు ఉప్పరపాలెం గ్రామానికి చెందిన ఓ మహిళ మరియు ఆమె కుమారుడు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి (కరెంట్ షాక్) గురై అక్కడికక్కడే మృతి చెందిన సంగతి విదితమే. ఈ దారుణ ఘటన గురించి తన అనుచరుల ద్వారా తెలుసుకున్న శివ తీవ్రంగా చలించిపోయారు. సమాచారం అందుకున్న మరుక్షణమే బాధిత కుటుంబం వద్దకు చేరుకుని వారిని పరామర్శించి, ఓదార్చారు. ఈ కష్ట సమయంలో వారికి తన వంతు బాధ్యతగా ?50,000 (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చింతా కిషోర్ కుమార్, వుసా రాంబాబు, అలాగే బాపట్ల బ్రదర్స్ తరఫున భాస్కర రాజు, జీణ ప్రసాద్, రాధాకృష్ణ, రమేష్, చాన్ రెడ్డి, దీపక్, నవీన్ మరియు పలువురు ముఖ్య నాయకులు, అనుచరులు పాల్గొన్నారు. గుండ్రెడ్డి శివ చేసిన ఈ తక్షణ సాయం పట్ల స్థానిక ప్రజలు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పల్నాడుకు ఫీవర్..!

ఆసుపత్రులకు వేలకు వేలు గుమ్మరించాల్సి వస్తోంది.

**పడకేసిన పారిశుద్ధ్యం.. కలుషిత నీటితో ముప్పు**

వర్షపు నీరు వీధుల్లో, ఖాళీ స్థలాల్లో నిలిచిపోయి మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. చాలా గ్రామాల్లో పంచాయతీల ఆధ్వర్యంలో పూడికతీత పనులు సకాలంలో చేపట్టకపోవడంతో మురుగునీరు నివాసాల మధ్యే నిల్వ ఉండి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. మరోవైపు తాగునీటి పైపులైన్లు లీకేజీలకు గురై మురుగు నీటితో కలిసిపోతుండటంతో కలుషిత నీటి సరఫరా జరుగుతోందని గ్రామీణులు ఆరోపిస్తున్నారు. రక్షిత మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ ప్రక్రియ నామమాత్రంగానే సాగుతోందని, బ్లీచింగ్ చల్లే నాథుడే కరువయ్యాడని ప్రజలు మండి

పడుతున్నారు.

**లోపించిన కార్యాచరణ**

నేషనల్ హెల్త్ మిషన్ కింద పల్నాడు జిల్లాకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కింద, అలాగే ఐడీఎస్‌పీ (ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్) కింద ఏటా భారీగా నిధులు, మందులు, ల్యాబ్ టెస్టింగ్ కిట్లు కేటాయిస్తున్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో దోమల నివారణకు చేపట్టాల్సిన ఫాగింగ్, యాంటీ-లార్వా ఆపరేషన్లు, స్ప్రేయింగ్ పనులు అనుకున్న స్థాయిలో జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో ఓపీ సంఖ్య భారీగా పెరుగుతున్నా.. చాలాచోట్ల మందుల కొరత, రక్త పరీక్షల ఫలితాలు ఆలస్యం కావడం గ్రామీణులను ప్రైవేటు ఆసుపత్రుల బాట పట్టేలా చేస్తోంది.

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..,.. తాగునీటిని తప్పనిసరిగా కాచి, చల్లార్చిన తర్వాతే తాగాలి. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి; పూలకుండీలు, ఎయిర్ కూలర్లు, పాత టైర్లలో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని వైద్య వర్గాలు స్పష్టం చేస్తున్నారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానిక ఆర్ఎంపీలను ఆశ్రయించి స్టీరాయిడ్లు వాడకుండా, వెంటనే సమీప పీహెచ్‌సీ లేదా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. దోమతెరలు, దోమల నివారణ ద్రవాలను వినియోగించాలి. శరీరం పూర్తిగా కప్పబడేలా దుస్తులు ధరించాలని కోరుతున్నారు. పల్నాడు జిల్లాలో పరిస్థితి మరింత విషమించకముందే జిల్లా అధికార యంత్రాంగం, వైద్యారోగ్య శాఖ సమన్వయంతో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో వెంటనే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు నిర్వహించి, మురుగు నిల్వలను తొలగించాలి. ప్రతి పంచాయతీ పరిధిలో ఫాగింగ్ చేపట్టడంతో పాటు నిరంతరం బ్లీచింగ్ పిచికారీ చేయాలి. ప్రతి గ్రామంలోనూ ప్రత్యేక వైద్య శిబిరాలు (మెడికల్ క్యాంపులు) నిర్వహించి అనుమానిత రోగులకు తక్షణమే రక్త పరీక్షలు, మందులు అందించాలి. తాగునీటి సరఫరా వ్యవస్థలను అధికారులు నిరంతరం పర్యవేక్షించి నాణ్యమైన, క్లోరినేట్ చేసిన తాగునీటిని అందించడం ద్వారానే పల్నాడు ప్రజలను ఈ విషజ్వరాల మహమ్మారి నుంచి రక్షించగలుగుతారు.

# చంద్రాజుపాలెం గ్రామంలో హెల్మెట్లు పంపణి కార్యక్రమం లో పాల్గొన్న డీఎస్పీ చైతన్య





**(బెల్లంకొండ)( క్రైమ్ కౌంటర్)(నాయక్)** మండలం చంద్రాజుపాలెం గ్రామంలో సత్తెనపల్లి( డీఎస్పీ డాక్టర్ ) కృష్ణ చైతన్య చంద్రాజుపాలెం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి విశేషాలను తెలుసుకొని, గ్రామస్తులకు రోడ్ యాక్సిడెంట్లు, ట్రాఫిక్ రూల్స్, మరియు రాబోయే పంచాయతీ ఎలక్షన్ గురించి మాట్లాడి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు గానీ అల్లర్లు గొడవలు చేసుకోకుండా ఉండాలని జిల్లాలోని మోడరన్ విలేజిగా ఉండాలని కోరుకుంటూ, గ్రామస్తులకు డిఎస్పీ చేతుల మీదగా 50 హెల్మెట్లు పంపిణీ చేసి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన గుంజ గంగారావుకు మరియు బెల్లంకొండ ఎస్సై పి. గోపి (డి.ఎస్.పి ) అభినందనలు తెలియజేశారు.

# దుర్గమ్మ దర్శనం @ 1000

అసంతృప్తి వ్యక్తం చేయడం, దీనికితోడు ఈ క్యూలైనులోనే అనధికార వీఐపీలు కలుస్తుండడంతో గంటల తరబడి సమయం పట్టడం ప్రతిఏటా వివాదాస్పదంగా మారుతోంది. అయితే ఈ చర్యలను నియంత్రించలేక అధికారులు మరో కొత్త దారి వెతుకున్నారు. ఆలయాన్ని వ్యాపార సంస్థగా మార్చేసి లాభాపేక్షే లక్ష్యంగా ఏకంగా సామాన్యులకు అమ్మ దర్శనం దూరం చేయడమే లక్ష్యంగా టికెట్ ధరను రూ. 1000 లకు పెంచేశారు. అయితే వీఐపీల కోసం మాత్రమే ఈ టికెట్లు అంటూ షో చేస్తున్నా సాధారణ భక్తులకు కూడా అంటగట్టి డబ్బులు సముపార్జించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారు.

**సిఫార్సు లేఖల వారి కోసం**

అయితే వీఐపీలు, సిఫార్సు లేఖలతో దర్శనానికి వచ్చేవారికే ఈ టికెట్లు ఇస్తామని చెబుతున్నారు. అయితే వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి కుటుంబ సభ్యులతో ఎటువంటి టికెట్ లేకుండానే నేరుగా బంగారు వాకిలి వరకు వెళ్లిపోతున్నారు. వీరిని నియంత్రించడం పోలీసులకు కూడా సవాళ్లుగా మారింది. ఏమైనా అంటే ఆ మంత్రి తెలుసు.. మేమే లేకుంటా ఉత్సవాలు ఎలా జరుగుతాయంటూ అన్ని శాఖల వారు బెదిరింపులకు దిగుతూ ఉత్సవ వాతావరణాన్ని గందరగోళానికి గురిచేస్తూ ఘర్షణలకు దిగడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో సిఫార్సు లేఖల వాళ్లు గతేడాది ఎన్ని టికెట్లు కొనుగోలు చేశారో ఆ లెక్కలు బహిర్గతం చేయాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ పేరుతో సామాన్య భక్తుల నడ్డి విరవడమే లక్ష్యంగా దేవస్థానం చర్యలు చేపడుతుందని మండిపడుతున్నారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు వచ్చిన సందర్భంగా ఉత్సవాల డ్యూటీలో ఉన్న సంబంధిత శాఖ ఉద్యోగులే వారికి స్వాగతం పలికి కుటుంబాలతో సహా వీఐపీ మార్గం నుంచి ఎంచక్కా తీసుకువెళ్లి రాజమర్యాదలతో దర్శనాలు చేయిస్తుంటారు. ఈ సందర్భంగా ఏ ఒక్క టికెట్ కూడా తీసుకున్న దాఖలాలు లేవు. ఒకవేళ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో వచ్చే వారికి టికెట్ తీసుకోమంటే... ఆ నేతలతో ఫోన్లు చేయించి ఉచితంగానే దర్శనాలు చేసుకుంటారే తప్ప టికెట్లు కొనుగోలు చేసే పరిస్థితి ఉండదు. అటువంటి ఈ నూతన విధానం ఎందుకు ప్రవేశపెట్టారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**గతంలో దసరా ఉత్సవాల్లో టికెట్ ధర పెంచేసి**

గతంలో దసరా ఉత్సవాల్లో వీఐపీ టికెట్ పేరుతో అప్పటివరకు అంతరాలయ దర్శనం రూ. 300 ఉన్న టికెట్ ధరకు ఒకేసారి రూ. 500 చేశారు. కేవలం ఉత్సవాల వరకే అని ప్రకటించారు. అయితే ఉత్సవాల పూర్తయిన తర్వాత భక్తుల దోపిడే లక్ష్యంగా దేవస్థానం అంతరాలయ దర్శన టికెట్ ధరను రూ. 500 చొప్పున కొనసాగించి భక్తుల జేబులు కొల్లగొడుతోంది. రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధి చెందిన తిరుమల లో కూడా రూ. 500 టికెట్ లేదని కేవలం రూ. 300లతోనే స్వామి దర్శనం చేసుకొనే అవకాశం ఉంటే దుర్గమ్మ సన్నిధిలో రూ. 500 టికెట్ ఏమిటని అప్పట్లో పలు విమర్శలు వచ్చినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి సైతం ఆ ధరలకే సై అంది. ప్రస్తుతం మరో అడుగు ముందుకు వేసి ఒకేసారి ఆ ధరను రెట్టింపు చేసే దిశగా ప్రణాళికలు రూపొందించింది. ఈ నిర్ణయాన్ని హిందూ ధార్మిక సంఘాలు తప్పుపడుతున్నాయి. ఈ అంశాన్ని సీఎం దృష్టికి కూడా తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి.

**రోజుకు ఆరు గంటలు మాత్రమే అవకాశం**

రూ.వెయ్యి టికెట్ తీసుకున్న తర్వాత.. ప్రత్యేక వాహనాల్లో కొండపైకి తీసుకెళ్తారు. వీరికి ప్రత్యేక లైన్‌ను ఏర్పాటు చేసి.. నేరుగా అంతరాలయ దర్శనం అవకాశం కల్పించాలి అని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే వేలకు వేలు పెట్టి టికెట్లు కొనుగోలు చేసిన ఉభయదాతల వాహనాలతోపాటు వారిని దర్శనానికి పంపేందుకు ఉత్సవాల్లో ఎన్ని పాట్లు పెడుతున్నారో ఆ అమ్మవారికే తెలియాలి. నూతన పద్ధతిలో టికెట్ కొనుగోలు చేసిన వారికి కూడా అవే పాట్లు తప్పేలా లేవు. ఏదిఏమైనా ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించాలని పలువురు కోరుతున్నారు.

# 33 రోజులుగా జీరో కరోనా కేసులు

**సెప్టెంబర్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో గత 33 రోజులుగా కొత్త కరోనా కేసులు ఒక్కటి కూడా నమోదు కాలేదని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ఆగస్టు 25 నుంచి శనివారం వరకు వందల మందికి పరీక్షలు నిర్వహించినా కొత్త కేసులు నమోదు కాలేదని తెలిపారు. ఇంకా, విశాఖలో 18 తూర్పుగోదావరి 12. కడపలో 8, ఎన్టీఆర్‌లో 3, బాపట్లలో మూడు, అల్లూరి, అనకాపల్లి, అనంతపురంలో రెండేసి కేసులున్నాయని చెప్పారు. వీరందరికీ చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.



# 3.ఓ విజయవంతం చేయాలి కొమ్మాలపాటి శ్రీధర్






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పల్లె పండుగ 3.0 విజయవంతానికి కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుమరియు పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు, పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం అన్నారు . ఈనెల

29న రామాపురంలో పల్లె పండుగ 3.0 ప్రారంభ కార్యక్రమం

నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమం చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హాజరై 3.0 ప్రారంభిస్తారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆత్మకూరు టౌన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణరెడ్డితో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె పండుగ 3.0 ప్రారంభ కార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేలా కృషి చేయాలని శ్రీధర్ సూచించారు. కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి తరలివెళ్లేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, పార్టీ శ్రేణుల భాగస్వామ్యం తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ మీ భద్రత కోసం.. నిర్లక్ష్యం వద్దు.

## ద్విచక్ర వాహనదారులకు పోలీసుల అవగాహన.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట --** నరసరావుపేట పట్టణంలో ద్విచక్ర వాహనదారులకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని టూ టౌన్ సీఐ సిహెచ్. ప్రభాకర్ తెలిపారు.

ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు. ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించడం వల్ల తలకు తీవ్ర గాయాలయ్యే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని అవగాహన కల్పించారు."హెల్మెట్ మీ భద్రత కోసం.. నిర్లక్ష్యం వద్దు"అంటూ వాహనదారులకు పోలీసులు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

# ఏపీ జీఎస్టీలో ఏఐ విప్లవం!

**సెప్టెంబర్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ వాణిజ్యపన్నుల శాఖలో అమలు చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాంకేతిక ఆధారిత సంస్కరణలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర పన్నుల శాఖ అధికారులను విశేషంగా ఆకర్షించింది. ఈ విధానంపై అధ్యయనం చేయడానికి ఆ రాష్ట్ర పన్నులశాఖ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఏపీలో పర్యటిస్తోంది. ఛత్తీస్‌గఢ్ ప్రత్యేక కమిషనర్ తరన్నుమ్ వర్మ నేతృత్వంలోని ఈ బృందం 3 రోజుల పాటు ఇక్కడ అమలు చేస్తున్న సాంకేతిక విధానాలను పరిశీలించింది. ఏపీ అవలంబిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్, పన్ను ఎగవేత నిరోధక చ ర్యలు, రాబడి పెంపుదల వ్యూహాలు, క్షేత్రస్థాయి తనిఖీల కోసం రూపొందించిన మొబైల్ అప్లికేషన్లను ఆ బృందం పరిశీలించింది. పన్ను చెల్లింపుదారుల రిస్క్ ప్రొఫైలింగ్, అనుమానాస్పద లావాదేవీల గుర్తింపు, కేసుల కేటాయింపు నుంచి చట్టబద్ధమైన నోటీసుల డ్రాఫ్టింగ్ వరకు దర్యాప్తు ప్రక్రియ అంతా ఏఐతోనే సాగుతోంది. అలాగే, కోర్టు కేసులను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి లీగల్ వింగ్ రూపొందించిన లీగల్ ఏఐ, డిజిటల్ కేసు మేనేజ్‌మెంట్ విధానాలను కూడా ఈ బృందం పరిశీలించింది. అనంతరం, ఏఐ ట్యాక్స్ సొల్యూషన్స్. సాంకేతికతపై తమ అధికారులకు శిక్షణ ఇవ్వాలని ఛత్తీసగఢ్ బృందం కోరింది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట భద్రత

## రౌడీషీటర్లు, పాత నేరస్థులపై నిరంతరం పర్యవేక్షణ: ఎస్పీ ఉమామహేశ్వర్

**చీరాల, సెప్టెంబర్ 27 (క్రైమ్ కౌంటర్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు.

చీరాల మున్సిపాలిటీ పరిధిలోని అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించేందుకు ఆదివారం చీరాల సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని ఎస్పీ సందర్శించారు. అనంతరం చీరాల మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల భద్రతపై సమీక్షించారు.

మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ అధికారులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు. పేరాల ఏఆర్ఎం హైస్కూల్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోని అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.

గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా సమస్యాత్మక ప్రాంతాలను ముందస్తుగా గుర్తిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వార్డులను క్రమం తప్పకుండా సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులపై నిరంతరం



నిఘా ఉంచామని, వారు ఎలాంటి అవాంఛనీయ కార్యకలాపాలకు పాల్పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ అధికారులు గ్రామాలను సందర్శించడం, పోలీస్ స్టేషన్ల పనితీరును సమీక్షించడం, స్థానిక పరిస్థితులను అంచనా వేయడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. తాను కూడా ఆకస్మికంగా వివిధ ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎం.డి. మొయిన్, చీరాల వన్‌టౌన్ సీఐ సోమశేఖర్, టూటౌన్ సీఐ శశికుమార్, చీరాల రూరల్ సీఐ సుధాకర్, వన్‌టౌన్, టూటౌన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేవలు వినియోగించుకోండి.

## సెప్టెంబర్ 28,29,30 తేదీల్లో ప్రత్యేకంగా బ్యాంకింగ్ సేవలు

## --మేనేజర్ కొండవీటి శ్రీనివాసరావు, మార్కెటింగ్ ఆఫీసర్ చేగు వెంకటేశ్వరరావు.



**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట-** పట్టణంలోని ప్రకాష్‌నగర్ రిజిస్టర్ ఆఫీస్ సమీపంలో ఉన్న ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ సేవలను పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ కొండవీటి శ్రీనివాసరావు,మార్కెటింగ్ ఆఫీసర్ చేగు వెంకటేశ్వరరావు కోరారు.

సెప్టెంబర్ 28,29,30 తేదీల్లో బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు.1949లో స్థాపించబడిన బ్యాంకు గత 76 సంవత్సరాలుగా ఖాతాదారులకు సేవలందిస్తూ, ప్రస్తుతం 23 బ్రాంచీలతో బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తోందని వివరించారు.బ్యాంకులో పొదుపు,ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై గరిష్ఠంగా 8.50 శాతం, ఇతరులకు 8.00 శాతం వరకు వార్షిక వడ్డీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ కాలపరిమితులకు అనుగుణంగా డిపాజిట్ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

మార్కెటింగ్ ఆఫీసర్ చేగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా బ్యాంకు ద్వారా హౌసింగ్ లోన్స్,గోల్డ్ లోన్స్,మార్టిగేజ్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్, వెహికల్ లోన్స్ తదితర రుణ సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకు 12 శాతం, జాయింట్ లైబిలిటీ గ్రూప్ లకు 16 శాతం వార్షిక వడ్డీ రేటుతో రుణ సదుపాయాలు ఉన్నాయని వివరించారు. బంగారు ఆభరణాలపై రుణం, ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖాతాదారుల విలువైన వస్తువుల భద్రత కోసం వివిధ పరిమాణాల్లో ఆధునిక లాకర్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.లాకర్లకు పరిమాణాన్ని బట్టి వార్షిక అద్దె, సెక్యూరిటీ డిపాజిట్ విధానం ఉంటుందని పేర్కొన్నారు.ఖాతాదారులకు సౌకర్యవంతమైన సేవల కోసం ఏపిబిఎస్,ఆర్ టి జి ఎస్ /నెఫ్ట్,ఏవైనా బ్రాంచ్ బ్యాంకింగ్,డీడీ ఁ పే ఆర్డర్ ,సిటిఎస్ క్లియరింగ్ , పాజిటివ్ పే,యూపీఐ,ఎన్ ఏ సి హెచ్ ,24/7 ఎటిఎం , ఐఎం పి ఎస్,మొబైల్ బ్యాంకింగ్, క్యూఆర్ కోడ్ స్కానర్ వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.నరసరావుపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కొండవీటి శ్రీనివాసరావు, మార్కెటింగ్ ఆఫీసర్ చేగు వెంకటేశ్వరరావు కోరారు.

పూర్తి వివరాలకు:

92464 53348

79976 23332.. ఈ నెంబర్ లకు సంప్రదించాలని తెలిపారు.

# సహేతుక కారణాలుంటేనే పీడీ ఉత్తర్వులు

## బెయిల్ షరతులు పరిగణనలోకి తీసుకోకుండా ఇచ్చే ఆ ఉత్తర్వులు చట్టబద్ధంకాదు: హైకోర్టు

## ఓ కేసులో నెల్లూరు కలెక్టర్ ఉత్తర్వులు, జీవో రద్దు

**సెప్టెంబర్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**అధికార పరిధి వెలుపల జరిగిన నేరాలను పరిగణనలోకి తీసుకొని ప్రివెంటివ్ డిటెన్షన్(పీడీ) యాక్ట్ కింద ఇచ్చే ఉత్తర్వుల్లో సహేతుకమైన కారణాలు పేర్కొనాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ కారణాలు చూపకుండా, బెయిల్ షరతులు పరిగణనలోకి తీసుకోకుండా జారీ చేసే పీడీ ఉత్తర్వులు చట్టబద్ధం కావని తేల్చిచెప్పింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ చింతలపూడి పురుషోత్తం కుమార్ ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. నెల్లూరుజిల్లా, వేదాయపాలెం త్యాగరాయరాయ నగర్‌కు చెందిన దేవళ్ల జయప్రకాశ్‌ను గూండాగా పరిగణిస్తూ ఏపీ పీడీ చట్టం-1986 లోని సెక్షన్ 3(1), 3(2) కింద జిల్లా కలెక్టర్/జిల్లా మేజిస్ట్రేట్ 2025 డిసెంబరు 2న నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. చిల్లకూరు, గూడూరు రూరల్, వేదాయపాలెం పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను ఉత్తర్వుల్లో ప్రస్తావించారు. కలెక్టర్ నిర్ణయాన్ని సమర్థిస్తూ సాధారణ పరిపాలనశాఖ 2026 ఫిబ్రవరి 2న జీవో ఇచ్చింది. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించడంతో పాటు తన భర్తను కోర్టు ముందు హాజరుపర్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జయప్రకాశ్ సతీమణి దివ్య హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది.పీడీ చట్టం కింద ఉత్తర్వులు ఇచ్చేందుకు డిటైనింగ్ అథారిటీ తన పరిధికి వెలుపల నమోదైన కేసులను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చని, అయితే ఆ ఘటనలు డిటైనింగ్ అథారిటీ పరిధిలో శాంతి భద్రతలకు ఏవిధంగా భంగం కలిగిస్తాయో స్పష్టమైన కారణాలను ఉత్తర్వుల్లో నమోదు చేయాలని తేల్చిచెప్పింది. పీడీ ఉత్తర్వులు ఇవ్వడానికి గల




కారణాలు పేర్కొంటూ కౌంటర్ అఫిడవిట్లలో ఇచ్చే వివరణలు చెల్లవని స్పష్టం చేసింది. అలాగే నిర్బంధించే ముందు ఏవైనా నేరాల్లో అప్పటికే అతను బెయిల్‌పై ఉంటే, బెయిల్ షరతులు నేరాలను అరికట్టడానికి సరిపోవా? పీడీ చట్టం కింద నిర్బంధించాల్సిన అవసరం ఉందా? అనే విషయాన్ని అధికారులు పరిశీలించాలని పేర్కొంది. ఈ అంశాలను పరిశీలించకుండా జారీ చేసే ప్రత్యేక కృషితో అమరావతి, పెదకూరపాడు మండలాలకు చెందిన 19 మంది బాధితులకు మొత్తం రూ. 8,60,789 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు.ఆ ఉత్తర్వులు చెల్లుబాటు కావంది. ప్రస్తుత కేసులో దేవళ్ల జయప్రకాశ్‌పై పీడీ చట్టం కింద ఉత్తర్వులు ఇచ్చే విషయంలో కలెక్టర్ ఈ అంశాలను పరిశీలించలేదని, ప్రత్యేక కృషితో అమరావతి, పెదకూరపాడు మండలాలకు చెందిన 19 మంది బాధితులకు మొత్తం రూ. 8,60,789 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ నేపథ్యంలో ఉత్తర్వులు, వాటిని ధ్రువీకరిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. పిటిషనర్ తరఫున న్యాయవాది రామ్‌లక్ష్మణ్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# సత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్ రేసులో టిడిపి సీనియర్ నేత ఆతుకూరి నాగేశ్వరరావు: వేడెక్కుతున్న స్థానిక రాజకీయాలు!



(సత్తెనపల్లి:)( క్రైమ్ కౌంటర్ )(నాయక్ ) సత్తెనపల్లి మున్సిపల్ రాజకీయాలు ఎన్నికల వేళ ఒక్కసారిగా వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎంపికపై తెలుగుదేశం పార్టీ (టిడిపి) వర్గాల్లో విస్తృతంగా చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో దాదాపు మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న పార్టీ సీనియర్ నేత ఆతుకూరి నాగేశ్వరరావు పేరు చైర్మన్ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. సుదీర్ఘ కాలంగా పార్టీకి అందించిన సేవలు, స్థానిక ప్రజలతో ఉన్న బలమైన సంబంధాలు నాగేశ్వరరావుకు కలిసివస్తాయని ఆయన వర్గం ధీమా వ్యక్తం చేస్తోంది.

**వ్యాపార, సామాజిక రంగాల్లో సుదీర్ఘ అనుభవం:**

ఆతుకూరి నాగేశ్వరరావు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, వాణిజ్య రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా, సత్తెనపల్లి పట్టణ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 25 సంవత్సరాల పాటు సేవలందించిన అనుభవం ఆయనకు ఉంది. అలాగే పల్నాడు జిల్లా బంగారం, వెండి వ్యాపార అధ్యక్షుడిగా, ఆంధ్ర చాంబర్ ఆఫ్ కామర్స్ ఈసీ మెంబర్‌గా కులమతాలకు అతీతంగా వ్యాపారుల సమస్యలపై ఆయన పనిచేశారు. ఇండియన్ కామర్స్‌లో ఈసీ మెంబర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. వ్యాపార వర్గాల్లో ఆయనకున్న ఈ పట్టు టిడిపికి స్థానికంగా కలిసివచ్చే అంశమని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

**స్థానిక పరిపాలనపై పట్టు:**

గతంలో మున్సిపల్ రాజకీయాల్లో టిడిపి తరపున ఫ్లోర్ లీడర్‌గా, వైస్ చైర్మన్‌గా కీలక బాధ్యతలు నిర్వహించడం ద్వారా స్థానిక సంస్థల పరిపాలన, సమస్యలపై నాగేశ్వరరావుకు పూర్తి అవగాహన ఏర్పడిందని ఆయన వర్గం చెబుతోంది. ఈ సుదీర్ఘ పరిపాలనా అనుభవమే ఆయనను మున్సిపల్ చైర్మన్ పీఠానికి సరైన అభ్యర్థిగా నిలబెడుతుందని వారు భావిస్తున్నారు.

**టిడిపి అధిష్టానం నిర్ణయంపైనే సర్వత్రా ఆసక్తి:**

మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎంపికలో టిడిపి అధిష్టానం అనేక రాజకీయ, సామాజిక సమీకరణాలను, పార్టీ పట్ల ఉన్న నమ్మకత్వాన్ని పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. నాగేశ్వరరావుకు ఉన్న సీనియారిటీ, వ్యాపార వర్గాలతో ఉన్న అనుబంధం, గతంలో పార్టీ తరపున నిర్వహించిన పదవులు ఆయనకు సానుకూల అంశాలుగా మారాయి. అయితే పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించే వరకు తుది నిర్ణయం ఎవరిదనేది చెప్పడం ముందస్తు అవుతుంది. మూడు దశాబ్దాల అనుభవం ఉన్న ఆతుకూరి నాగేశ్వరరావు పేరు టిడిపి రేసులో తెరపైకి రావడంతో సత్తెనపల్లి మున్సిపల్ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారాయి.

# బాధితులకు కొండంత అండగా సీఎం సహాయనిధి: ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.

## 72 మందికి రూ.63.45 లక్షల విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ.

## 16 మందికి రూ.29.39 లక్షల విలువైన ఎల్ఓసి పత్రాల అందజేత.

క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట– అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పులు చేసి వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసాగా నిలుస్తోందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మంజూరైన 72 మంది లబ్ధిదారులకు రూ.63,45,952 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపీ ఆదివారం పంపిణీ చేశారు.అత్యవసర వైద్య చికిత్స అవసరమైన 16 మందికి రూ.29,39,455 విలువైన ఎల్ ఓ సిపత్రాలను ఇప్పటికే అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ అనారోగ్యం ఒక్కసారిగా కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతుందని,అలాంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. వైద్య చికిత్స కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సకాలంలో సహాయం అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని,ప్రజలకు అవసరమైన సమయంలో



ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఎంపి శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు.

# జనసేనలోకి వైసీపీ నేతల క్యూ..!

## చేరికలకు పవన్ కల్యాణ్ గ్రీన్‌సిగ్నల్

## నేతల చరిత్ర పరిశీలించాక అనుమతి




సెప్టెంబర్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్): వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతోంది. గత రెండు, మూడు రోజుల్లోనే పలువురు జగన్ పార్టీ కీలక నేతలు జనసేనలో చేరిపోయారు. తుని నియోజకవర్గం నుంచి యనమల కృష్ణుడు, హిందూపురం నుంచి నవీన్ నిశ్చల్‌తో పాటు పత్తిపాడు నియోజకవర్గానికి చెందిన వరుపుల సుబ్బారావు.. పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితోపాటు జిల్లా, మండల స్థాయి నేతలు కూడా జనసేన కండువా కప్పుకొన్నారు. వైసీపీ నుంచి జనసేనలోకి మరింతమంది నేతలు చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. కూటమిలో కీలకంగా ఉన్న జనసేన ఇటీవల వరకు చేరికల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించింది. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడటంతో పాటు రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి నుంచే పార్టీ బలం పెంచుకునే ఆలోచనలో అధినాయకత్వం ఉంది. ఈ నేపథ్యంలో చేరికలకు గేట్లు తెరిచింది. ముఖ్యంగా వైసీపీ నుంచి వచ్చేవారికి తొలి ప్రాధాన్యం ఇస్తోంది. ప్రజల్లో రోజురోజుకు వైసీపీ పట్ల వ్యతిరేకత పెరగడం, ఆ పార్టీలో పరిస్థితులు దిగజారిపోవడం, పార్టీ కేడర్‌ను అధినాయకత్వం పట్టించుకోకపోవడంతో చాలా మంది నేతలు పార్టీ మారేందుకు సిద్ధపడుతున్నారు. ఈ అవకాశాన్ని జనసేన పార్టీ సద్వినియోగం చేసుకుంటోంది. అధినాయకత్వం చేరికలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో జనసేన కార్యాలయానికి భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. దరఖాస్తు చేసుకున్న నాయకుల చరిత్రను క్షుణ్ణంగా పరిశీలించి, వారితో మాట్లాడిన తర్వాతనే అధినేత పవన్ గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నారు.

**ఉత్తరాంధ్ర నుంచి భారీగా..**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి వైసీపీ నాయకులు జనసేనలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారు. గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర వైసీపీ కీలక నేతల కన్ను జనసేన వైపు ఉంది. వైసీపీ హయాంలో మంత్రిగా పని చేసిన ఓ కీలక నేతతో పాటు ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు జనసేన నాయకులతో టచ్‌లోకి వెళ్లారని తెలిసింది. పవన్ గ్రీన్‌సిగ్నల్ ఇస్తే ఈ వారంలోనే వారు జనసేనలో చేరేందుకు సిద్ధపడుతున్నారు. వారితో పాటు స్థానిక నేతలు కూడా భారీగా పార్టీ మారతారని చెబుతున్నారు. మరోవైపు రాయలసీమలో బలమైన నాయకత్వం కోసం జనసేన చూస్తోంది.

# గంగారావు సహకారంతో డి.ఎస్.పి చేతుల మీదగా హెల్మెట్ల పంపిణీ



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజక వర్గం : హెల్మెట్ మీ భద్రత కోసం నిర్లక్ష్యం వద్దనీ సత్తనపల్లి డిఎస్పి కృష్ణ చైతన్య ఆదివారం అన్నారు. ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు సహకారంతో వాహనదారులకు డిఎస్పీ చేతుల మీదుగా హెల్మెట్లు అందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ చైతన్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించడం వల్ల తలకు తీవ్ర గాయాలయ్యే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని అవగాహన కల్పించారు.

“హెల్మెట్ మీ భద్రత కోసం.. నిర్లక్ష్యం వద్దు”అంటూ వాహనదారులకు డిఎస్పి చైతన్య సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంకొండ ఎస్సై గోపి, నంది రాజుపాలెం పాలెం సొసైటీ చైర్పర్సన్ ఓరుసు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి జోష్!



సెప్టెంబర్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కంపెనీలు ముందుకొస్తున్నాయి. రేవాక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మొత్తం రూ.1,388 కోట్ల పెట్టుబడితో చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లె మండలం కైగల్ గ్రామంలో 40.50 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 1,000 మందికి ప్రత్యక్షంగా, మరో 3వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.592.22కోట్ల ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు, క్లియరెన్స్‌లు త్వరితగతిన అందించాలని ఆదేశిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (ఫుడ్ ప్రాసెసింగ్) చిరంజీవి చౌదరి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. హిందుస్థాన్ కోకాకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విజయనగరం జిల్లా ఎస్.కోట మండలంలోని జేఎస్‌డబ్ల్యూ ఇండస్ట్రియల్ పార్క్‌లో కొత్త బేవరేజెస్ తయారీ యూనిట్ ఏర్పాటుతో పాటు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ఇప్పటికే ఉన్న యూనిట్‌ను విస్తరించనుంది. ఈ రెండు ప్రాజెక్టులకు కలిపి రూ.1,127 కోట్ల పెట్టుబడితో ప్రతిపాదనలు సమర్పించింది. ఈ ప్రాజెక్టులకు రూ.409.59 కోట్ల విలువైన ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు.ఎపిటోమ్ ఇండస్ట్రీస్ ఇండియా సంస్థ రూ.530.65 కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం ఈపూరు గ్రామంలోని 15ఎకరాల సొంత స్థలంలో ఆధునిక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ ప్రాజెక్టుకు రూ.185.09 కోట్ల విలువైన ప్రోత్సాహకాలను ప్రకటించారు. కెల్లాగ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తిరుపతి జిల్లా శ్రీసిటీలోని మ్యూస్లీ, మల్టీగ్రేన్ చాకోస్ ప్లాంట్‌ను విస్తరించడానికి గాను రూ.211.70 కోట్ల పెట్టుబడితో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీనికి ఆమోదం తెలిపిన ప్రభుత్వం రూ.60.99కోట్ల ప్రోత్సాహకాలను ప్రకటించింది. నెల్లూరు జిల్లాలోని రమణాయుడుపల్లి, చినమాచనూరు, రాజవోలు గ్రామాల్లో రూ.222.63 కోట్ల పెట్టుబడితో సమగ్ర కోళ్ల పెంపకం, గుడ్ల ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు శ్రీ వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ముందుకొచ్చింది. ఈ ప్రాజెక్టులకు ప్రభుత్వం రూ.42.11 కోట్ల వరకు ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రకటించింది.

# కాంగ్రెస్‌తో పొత్తు కోసమే ‘సర్’పై నాటకమా?

సెప్టెంబర్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్): 2023లో కేంద్రం తీసుకొచ్చిన ఎన్నికల సంఘం నియామక చట్టానికి మద్దతు పలికిన వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి.. ఇప్పుడు నియామక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) ఉండాలని సరికొత్త డిమాండ్లు తెరపైకి తేవడం వెనుక ఆంతర్యమేమిటని టీడీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రశ్నించారు. ‘సర్’ ప్రక్రియ రాజకీయంగా దుర్వినియోగమవుతోందంటూ ఓవైపు జగన్ బహిరంగ విమర్శలు గుప్పిస్తూ.. మరోవైపు సర్ పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ వైసీపీ తరఫున ఆ పార్టీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టును ఎందుకు ఆశ్రయించారో సమాధానం చెప్పాలని నిలదీశారు. న్యాయస్థానంలో ఒకలా, ప్రజల ముందు మరోలా వ్యవహరిస్తూ నాటకాలాడుతున్నారని లావు శనివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2“.Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.




PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 280 ప్రకాశం, సోమవారం 28- 09 - 2026 పేజిలు : 4 వెల. 2







## మూడు రోజులు బ్యాంకులు బంద్




**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)** దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగ సంఘాలు మూడు రోజుల సమ్మెకు పిలుపునిచ్చాయి. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు ఈ సమ్మె కొనసాగనుంది. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఈ సమ్మె జరగనుంది. ముఖ్యంగా ఐదు రోజుల పనిదినాల విధానం అమలు చేయాలనే డిమాండ్‌తో పాటు పెన్షన్, ఉద్యోగ సంబంధిత అంశాలను సంఘాలు ప్రస్తావిస్తున్నాయి. ఈ సమ్మె కారణంగా సోమ, మంగళ, బుధవారాల్లో బ్యాంకులు పని చేయవు. ఈ సమ్మె ప్రభావం ప్రధానంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులపై ఉండే అవకాశం ఉంది. ప్రైవేట్ రంగ బ్యాంకులపై ఈ సమ్మె ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చు. అయితే బ్యాంకును బట్టి సేవల్లో కొంత మార్పు ఉండొచ్చు.

## మార్కాపురం జిల్లా కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి నివాస భవనానికి శంకుస్థాపన



**క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా ...**జిల్లా ఆరవ అదనపు న్యాయస్థానం ప్రాంగణంలో భూమిపూజ నిర్వహించిన హైకోర్టు జడ్జిలుహైకోర్టు న్యాయమూర్తులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, ఆలపాటి గిరిధర్, వై. లక్ష్మణరావు చేతుల మీదుగా శంకుస్థాపనకార్యక్రమంలో జిల్లా జడ్జి సత్యానంద్, ఆరవ అదనపు జిల్లా జడ్జి దుర్గాభవాని, పలువురు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులుఅనంతరం కోర్టు హాల్లో జిల్లాలోని వివిధ న్యాయస్థానాల న్యాయమూర్తులతో హైకోర్టు జడ్జిల ఆధ్వర్యంలో సదస్సుహైకోర్టు జడ్జిలను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ విజయ సునీత, జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా....

## బాలికల హాస్టల్ తనిఖీ



**ఒంగోలు క్రైకౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,**జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్. లక్ష్మానాయక్ ఒంగోలు భాగ్యనగర్ లోని ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ ను ఆదివారంతనిఖీ చేశారు.

తనిఖీ ముఖ్యాంశాలు:విద్యార్థినులతో ముఖాముఖిలి: ఈ సందర్శనలో భాగంగా విద్యార్థినులతో మాట్లాడి వారి చదువులు, విద్యాపరమైన ప్రతిభ భవిష్యత్ లక్ష్యాల ను గురించి ఆరా తీశారు

వంటగది స్టోర్ రూమ్ పరిశీలన:

హాస్టల్‌లోని స్టోర్ రూమ్ కిచెన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి, అక్కడ ఏర్పాట్లు నిర్వహణ తీరును సమీక్షించారు. సహపంక్తి భోజనం:లి నిర్దేశిత మెను ప్రకారం తయారుచేసిన అల్పాహారాన్ని పూరీ ఆలు కుర్మా విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం స్వీకరించాను. ఈ తనిఖీ సమయంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె. స్వప్న లత పాల్గొన్నారు.ఆదేశాలు జారీ :వంటగది, స్టోర్ రూమ్ హాస్టల్ ప్రాంగణం అంతటా ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా అత్యుత్తమ పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని హెచ్‌డబ్ల్యూఓను ఆదేశించారు. నిత్యం నిర్దేశిత మెను ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించేలా ఎల్లప్పుడూ తగు జాగ్రత్తలను తీసుకోవాలని స్పష్టం చేశారు.

## మీకోసం -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టర్ పి.రాజాబాబు



**ఒంగోలు క్రైకౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు**,ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే లిలిప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లిను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించిన సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం లి"సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ (జఈఅఓవఅ ఖీవవఐఝఎఐఎ౮=) కోడ్"లిను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు చేసిన ఫిర్యాదుల పరిష్కారంపై వారి అభిప్రాయాలను నేరుగా సేకరించి, పరిష్కార నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో ప్రదర్శించిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ను ఫిర్యాదుదారులు స్కాన్ చేసి తమ సమస్య పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ నమోదు చేయవచ్చని తెలిపారు.కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణతో పాటు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందడంతో పాటు, సమస్య పరిష్కారమైన అనంతరం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను నమోదు చేసి ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామాచేయాలి.. సిఐటియునిరసన




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్** ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కందుకూరు పట్టణంలోని అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటి యు నాయకులు ఎస్. ఏ.గౌస్ అధ్యక్షత జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి గెంటనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలో ముగ్గురు ఉంటే మిగతా ఇద్దరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా బిజెపి ప్రభుత్వం చేయమన్నట్లే చేయడం జ్ఞానేష్ కుమార్ పనిగా ఉందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్స్ ని తొలగించడం జరిగిందన్నారు . దీని ఫలితంగా అన్ని రాష్ట్రాల్లో బిజెపి గెలిచే అవకాశాల్ని జ్ఞానేష్ కుమార్ కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల జరిగినటువంటి ఓటర్ల వెరిఫికేషన్ లో 44 లక్షలు ఓటర్లను తొలగించడం దుర్మార్గం అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో కూడా 22 వేల ఓట్లు కోల్పోయామని తెలిపారు. ఇది అధికార పక్షానికి మేలు చేసే చర్య అన్నారు.అందుకనే జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఉద్యమం నడుస్తుందని జీ.వెంకటేశ్వర్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా కార్యదర్శి

శ్రీనివాసులు , జిల్లా నాయకులు జీవీబీ కుమార్ , అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ ఇందిరావతి, పి టి పి యూనియన్ నాయకులు మస్తానమ్మ, చిలకా.శ్రీనువాసులు , కే తిరుపతమ్మ, వై కోటేశ్వరమ్మ, తిరుపాలు, శేఖర్, నాగేశ్వరరావు, యశోద, విజయ కుమారి, డి ఎం రాయుడు, ఆర్ సుబ్బలమ్మ, గడ్డం వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు

## మళ్లీ పెరిగిన ఎండ

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**వర్షాలు తగ్గుముఖం పట్టడంతో రాష్ట్రంలో పలుచోట్ల మళ్లీ ఎండలు పెరిగాయి. శనివారం ఆకాశం నిర్మలంగా ఉండడంతో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. తిరుపతిలో అత్యధికంగా 38.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండ తీవ్రత కారణంగా వాతావరణ అనిశ్చితి నెలకొని అక్కడక్కడ వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని ఎక్కువ ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగుతుందని, అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అయితే, ఆదివారం పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శ్రీకాకుళం, అల్లూరి, పోలవరం జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని వివరించింది. కాగా, మూడు రోజుల క్రితం తీరం దాటిన తీవ్ర వాయుగుండం ఉత్తర ఈశాన్యంగా పయనించే క్రమంలో వాయుగుండంగా మారి శనివారం మధ్యాహ్నం ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ పరిసరాల్లో కొనసాగింది. శనివారం రాత్రికి తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది.



## గోదావరికి పెరిగిన వరద



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**గోదావరికి వరద పోటెత్తుతోంది. ఎగువన వర్షాలు తగ్గుముఖం పట్టినా వరద ఉధృతి మాత్రం తగ్గలేదు. ఎగువ రాష్ట్రాల నుంచి, ఉపనదుల నుంచి వస్తున్న వరద జలాలతో గోదావరి నీటిమట్టం శనివారం నాటికి అనూహ్యంగా పెరిగింది. దీంతో పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే నుంచి 5,38,238 క్యూసెక్కుల వరద జలాలను దిగువకు విడుదల చేసినట్టు డీఈ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎగువ కాఫర్ డ్యామ్‌కు ఎగువన 30.850 మీటర్లు, స్పిల్‌వే ఎగువన 30.950 మీటర్లు నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం బ్యారేజీ 175 గేట్లను 1.5 మీటర్ల మేర పైకి ఎత్తి సముద్రంలోకి 5.18 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉపనది శబరి పరీవాహక ప్రాంతంలో కురిసిన వర్షాలతో ఇప్పటికే వరద పోటెత్తింది. మరో ఉపనది ఇంద్రావతి పరీవాహక ప్రాంతంలో కురిసిన వర్షాల వల్ల వస్తున్న వరద ప్రవాహం ఆదివారం ఉదయానికి ధవళేశ్వరం వద్దకు చేరుకోనుంది. తెలంగాణలోని భద్రాచలం వద్ద నీటిమట్టం శుక్రవారం 23 అడుగులు ఉండగా.. ఇంద్రావతి ప్రవాహం వల్ల శనివారం అది 29 అడుగులకు చేరింది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద ఉధృతి 6 లక్షల క్యూసెక్కుల వరకు చేరుకొనే అవకాశం ఉంది.

## పాపూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన.. ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఐపీయస్



**పామూరు, సెప్టెంబర్ 27, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)** రానున్న ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా ఈరోజు పామూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, తనిఖీలు చేపట్టారు. పామూరు పోలీస్ స్టేషన్ ను మరియు చుట్టూ ఉన్న పరిసరాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అనంతరం స్టేషన్లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు, వాటి యొక్క స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలోని శాంతి భద్రత ల గురించి ఆరాదిశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరక్కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలి.చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టి నివారించాలి.రానున్న స్థానిక ఎన్నికల నిమిత్తం సిబ్బందికి కేటాయించిన గ్రామాలలో సమాచారాన్ని క్షేత్రస్థాయిలో సేకరిస్తూ ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## సీఈసీ చట్టాన్ని పునఃసమీక్షించాలి



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామక చట్టం-2023ను పునఃసమీక్షించాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. కేంద్రం 2023లో చేసిన ఈ చట్టాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఓటర్ల జాబితాలపై స్పష్టత ఇవ్వాలని శనివారం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని, ఓటు హక్కును వినియోగించుకునేలా వ్యవస్థలను పటిష్ఠం చేయాలని కోరారు. ఎన్నికల సంఘం కమిషనర్ల మధ్య విబేధాలు ఉన్నట్లుగా కథనాలు రావడం, ఓటర్ల జాబితాపై ఆరోపణలు వస్తున్న దృష్ట్యా సీఈసీ నియామక చట్టాన్ని తక్షణమే పునఃసమీక్షించాల్సి ఉందన్నారు. జగన్ చేసిన ట్వీట్‌కు టీఎంసీ ఎంపీ మహువా ఘాటుగా స్పందించారు. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామక చట్టాన్ని వ్యతిరేకిస్తున్న జగన్.. భవిష్యత్తులో కేంద్రానికి సపోర్టు చేయరాదని సూచించారు. అప్పట్లో ఈ చట్టానికి వైసీపీ ఎంపీలు మద్దతు తెలిపిన విషయాన్ని ఆమె గుర్తు చేస్తూ.. పరోక్షంగా తప్పును అంగీకరించారని అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పట్లో కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామక చట్టం-2023ను సమర్థించిన జగన్.. తాజాగా ఈ చట్టాన్ని వెనక్కు తీసుకోవాలంటూ పేర్కొనడంపై రాజకీయవర్గాల నుంచి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## కారు అద్దాలు పగులకొట్టి.. అందులోని వారిని కొట్టి

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**దుండగులు ఓ కారు అద్దాలను పగులకొట్టి, కారులోని వారి పై దాడి చేసి భారీగా నగదు, బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి విశాఖపట్నంలో జరిగింది. ద్వారకానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. ఎన్ఏడీ జంక్షన్ సమీపాన గల బుచ్చిరాజుపాలెం ప్రాంతానికి చెందిన కొణతాల రమేశ్ ట్రేడింగ్, మార్కెటింగ్ వ్యాపారం చేస్తుంటారు. ఆయనకు ఆన్‌లైన్‌లో రాజు అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఇండియన్ కరెన్సీ ఇస్తే దానికి బదులుగా తాను డాలర్లు ఇస్తానని రాజు చెప్పాడు. అతని సూచన ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి రమేశ్, ఆయన భార్య, పిల్లలు, స్నేహితుడు డి.రమేశ్‌తో కలిసి కారులో రూ. 71.2 లక్షల నగదుతో ద్వారకానగర్‌లోని డైమండ్ పార్కు వద్ద గల బ్యాంక్ ఆఫ్ బరోడా వద్దకు చేరుకున్నారు. అక్కడకు తమను రాజు పంపించాడంటూ కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. రమేశ్‌కు అనుమానం వచ్చి కారు దిగలేదు. అయితే వారు కారు అద్దాలు పగులకొట్టి, కారులోని వారందరినీ కొట్టి నగదుతో పాటు 10 తులాల బంగారం దోచుకుపోయారు. దీంతో కొణతాల రమేశ్ ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఉమామహేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు ద్వారకా క్రైమ్ ఎస్ఐసంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. శ్రీనివాస్ శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## డిజిటల్ వేదికగా పార్టీ స్వరం... ప్రజల గొంతుగా ప్రతి కార్యకర్త..!

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా, విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని కమతమూరులో శ్రీ దండు మారెమ్మ దేవాలయ మండపంలో ఐ.టీడీపీ వర్క్‌షాప్‌ను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ వర్క్‌షాప్‌లో నియోజకవర్గ నాయకులతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పంచాయతీ స్థాయి ఐ.టీడీపీ బాధ్యులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డిజిటల్ మీడియా శక్తిని సమర్థవంతంగా వినియోగిస్తూ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ, ప్రతి ప్రజానికానికీ చేరవేయడంలో ఐ.టీడీపీ కార్యకర్తలు సమన్వయంతో, నిబద్ధతతో పనిచేయాలని శిక్షణ తరగతుల్లో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు సూచించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు తరలిరండి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ఈనెల 29వ తేదీన ఉదయగిరి నియోజకవర్గంలో జరగబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనకు ఉలవపాడు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావుకోరారు.

ఉలవపాడు లో ఆయన ఆదివారం నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి సహా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారని చెప్పారు. ఉలవపాడు మండలానికి 15 ఆర్టీసీ బస్సులు కేటాయించామని, అన్ని గ్రామాల్లో నేతలు, కార్యకర్తలు తరలివచ్చి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో మండల పరిశీలకురాలు, వాడవల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యురాలు గుండవరపు పద్మావతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమ్మనబ్రోలు మాధవ, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీనివాసులు, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దసాని మహేంద్ర, కార్యదర్శి దార్ల యలమందమ్మ, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# కార్డన్ సెర్చ్



**సింగరాయకొండ క్రైం కౌంటర్ ప్రతినిధి,**జిల్లా ఎస్పి వి.హర్ష వర్ధన్ సూచనల మేరకు ఒంగోలు రాయపాటి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సింగరాయకొండ సీఐ వై శ్రీహరి సింగరాయకొండ లోని (వెంకటేశ్వర కాలనీ)రాజుల కాలనీ లో ఒ కార్డన్ సెర్చ్ ఆదివారం నిర్వహించారు. , జరుగుమల్లి ఎస్సై భాగ్యరాజు సిబ్బంది 25 మంది పాల్గొన్నారు. వాహనాల తనిఖీలో ఎటువంటి కాగితాలను చూయించని 6 టూ వీలర్స్, అదుపులోనికి తీసుకుని, డాక్యుమెంట్స్ చూసి, వాహన యజమానులకు అప్పగించారు. గంజాయి అక్రమ రవాణా గురించి, గంజాయి వలన సామాన్య కుటుంబాలు సర్వ నాశనం అవటం వంటి విషయాలు గురించి వివరించారు. అదేవిధంగా ఎక్కువ మరణాలు రోడ్డు ప్రమాదాల వలననే జరగటం చాలా బాదాకారం, హెల్మెట్ ఉపయోగిస్తే పచాలా వరకు రోడ్డు ప్రమాదాలు తగ్గి మరణాలు తగ్గుతాయని చెప్పారు. మరో ముఖ్య విషయం , సైబర్ నేరాలగురించి, దీనిలో చిన్న పెద్ద ఆడ మగ అనే తేడా లేకుండా నేరాలు జరుగుతున్నాయనీ అన్నారు. చిన్న చిన్న తప్పిదాలతో, మెసేజ్ లతో డబ్బులు పోగొట్టుకోవటం బాగా జరుగుతుందన్నారు సైబర్ క్రైమ్ లో ఫోన్ లో ఎవరు ఏమి అడిగితే అలా ఓటిపిలు చెప్పకుండా, అనుమానం వచ్చిన వెంటనే లోకల్ పోలిసులకు సమాచారం ఇచ్చినట్లైతే మీకు సత్వర న్యాయం చేయగలం అని ప్రజలకు అవగాహన కల్పించారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవ శుభాకాంక్షలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హృదయపూర్వక శుభాకాంక్షలను తెలిపారు. మన దేశం, మన రాష్ట్రం ప్రకృతి అందాలు, చారిత్రక కట్టడాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, సాంస్కృతిక వారసత్వంతో ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే అపారమైన సంపదను కలిగి ఉందనిఅన్నారు.పర్యాటకం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, మన సంస్కృతి ప్రపంచానికి మరింత చేరువ అవుతుందని పేర్కొన్నారు. మన ప్రాంతంలోని పర్యాటక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదేశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై, వాటి పరిశుభ్రత, పరిరక్షణకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రూ.756 కోట్లలో 400 కోట్లు పులివెందులకే



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**గత వైసీపీ ప్రభుత్వంలో వైద్య కళాశాలలకు పీజీ సీట్ల ద్వారా వచ్చిన రూ.756 కోట్లను మాజీ సీఎం జగన్ దారి మళ్లించారని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. అందులో ఏకంగా రూ.400 కోట్లు ఒక్క పులివెందుల మెడికల్ కాలేజీకి ఖర్చు చేశారని, మిగిలిన జిల్లాలను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మంజూరు చేసినఎంపీ లాడ్స్ నిధులు రూ.75 లక్షలతో అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నిర్మించిన విశ్రాంతి భవనాన్ని మంత్రి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం అనేక వైద్య కళాశాలలను 'నాడు-నేడు' కింద అభివృద్ధి చేస్తామని రూ.9వేల కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చిందని తెలిపారు. వీటికి ఎలాంటి ఫైనాన్షియల్ టై అప్ (ఆర్థిక నిధుల గ్యారెంటీ) ఇవ్వలేదని, నిధులపై స్పష్టత లేకుండానే కాంట్రాక్టర్లకు కంటితుడుపుగా అనుమతులు ఇచ్చిందని వివరించారు. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకుని, కేవలం గుంతలు తవ్వి, పునాదుల వద్ద మట్టిని వేయించి పారిపోయారని విమర్శించారు. దీంతో పనులన్నీ మధ్యలోనే ఆగిపోయాయని మంత్రి ఎద్దేవా చేశారు. వైద్య కళాశాలల నిర్మాణాలను పూర్తిచేసేందుకు, మౌలిక సదుపాయాలను పెంచేందుకు రూ.13,500 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. వీటిని త్వరితగతిన ఆమోదింపచేసుకుని, ప్రాధాన్య క్రమంలో పనులు చేస్తామని సత్యకుమార్ పేర్కొన్నారు.

## 15వేల పరుగుల క్లబ్‌లో విరాట్ కోహ్లీ.. సచిన్ రికార్డు బ్రేక్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో 15 వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. తిరువనంతపురంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఈ ఘనతను అందుకున్నాడు. కేవలం 303 ఇన్నింగ్స్‌ల్లోనే 15 వేల పరుగులు పూర్తి చేసి.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్(377 ఇన్నింగ్స్) రికార్డును బ్రేక్ చేశాడు.వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగే సమయానికి కోహ్లీ ఖాతాలో 14,941 వన్డే పరుగులు ఉన్నాయి. దీంతో 59 పరుగులు చేస్తే 15 వేల మార్క్‌ను చేరుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో కేవలం 46 బంతుల్లోనే ఆ పరుగులు సాధించాడు. ప్రస్తుతం 63 బంతుల్లో 83 పరుగులతో క్రీజులో ఉన్నాడు. వన్డేల్లో 15 వేల పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు నెలకొల్పాడు.

# నకిలీ మిరప మొక్కలతో మోసపోయిన ముచ్చింతాల రైతులు

### 50 రోజుల తరువాత మొక్క ఫెయిల్ అయిందన్న కంపెని
### మొక్కకి మొక్క మాత్రమే ఇస్తామన్న కంపెనీ
### ప్రతి కూల వాతావరణం, ఇన్ని రోజుల శ్రమకు తగ్గ పరిహారం ఇవ్వాలని మీడియా ముందు వాపోయిన రైతులు





**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:** మండలంలోని ముచ్చింతాల గ్రామంలోని కొందరు రైతులు భీమవరం అలాగే చందర్లపాడు మండలంలోని ఓ ప్రముఖ కంపెనీకి చెందిన మిరప మొక్కలను కంపెనీ వారిచ్చిన నమ్మకంతో కొనుగోలు చేశారు.

ఈ సంవత్సరం ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య ఎంతో ఆశగా మొక్కలు కొనుగోలు చేసి, మొక్కలు వేసి,ఎల్నీనో ప్రభావంతో వర్షాలు లేకపోయినా మోటార్ల సాయంతో 50 రోజులు పాటు తీవ్రంగా శ్రమించారు. తీరా మిరప మొక్క కంపెనీ యజమానులు 50 రోజుల తర్వాత ఇచ్చిన సమాధానంతో... ఆ కంపెని దగ్గర మొక్కలు కొన్న రైతులు అవక్కయ్యారు

రైతులు తమ దగ్గర కొన్న మొక్కలు ఫెయిల్ అయ్యాయని, వాటికి బదులుగా మొక్కకు మొక్కను కట్టిస్తామని చెప్పడంతో ఏం చేయాలో తోచక మీడియాకు సమాచారం అందించారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులు బాగోకపోయినప్పటికిని, వేల రూపాయలు హెచ్చించి సుమారు 20 ఎకరాలకు మిరప మొక్క కొన్నామని, తీరా 50 రోజులు అనంతరం కష్టపడిన శ్రమ, డబ్బు అంతా వృధా అయ్యాక మొక్కకు మొక్క మాత్రమే ఇవ్వడం సబబు కాదని, తప్పకుండా తమకు నష్టపరిహారం ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేసారు.

# సీపీని కలిసిన వైసీపీ ప్రతినిధి బృందం



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసీపీ శ్రేణులపై కక్షసాధింపు చర్యలు, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారంటూ వైసీపీ నేతలు విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పోలీసుల వ్యవహారశైలిపై తమ అభ్యంతరాలను సీపీ దృష్టికి తీసుకెళ్లారు. డీఎస్సీ నిరసన కార్యక్రమంలో వైసీపీ నేతలపై నమోదు చేసిన కేసుల వ్యవహారంపైనా సీపీకి వివరించారు. పోలీసుల ఏకపక్ష వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన నేతలు, తమపై నమోదు చేసిన కేసుల అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, ఇతర వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# ధైర్యం, సాహసం, ఆత్మగౌరవానికి ప్రతీక ఐలమ్మ

### బీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**చిట్యాల ఐలమ్మ ధైర్యం, సాహసం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయురాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం గుంటూరు నగరంలోని 43వ డివిజన్ చంద్రమౌళినగర్ పోస్టాఫీస్ సమీపంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఐలమ్మ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. చిట్యాల ఐలమ్మ ఒక సామాజిక వర్గానికే పరిమితమైన నాయకురాలు కాదని, ధైర్యానికి, సాహసానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన గొప్ప స్ఫూర్తి ప్రదాతగా ఆమెను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని గళ్ళా మాధవి అన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సమాజానికి సేవ చేసే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ బీసీ వర్గాలకు రాజకీయ అవకాశాలు, ప్రాతినిధ్యం కల్పిస్తూ వస్తోందని గళ్ళా మాధవి తెలిపారు. తనకు ఎమ్మెల్యేగా మాత్రమే కాకుండా పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక వేదికైన పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా అవకాశం కల్పించిన టీడీపీ, కూటమి నాయకత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న వెనుకబాటుతనం, సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. బీసీ రక్షణ చట్టం, సంక్షేమ పథకాలు, పెన్షన్ల వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వివిధ సామాజిక వర్గాల ప్రజల ఆశలు, అభ్యర్థనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి సాధనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలని పిలుపునిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పెద

# స్థానిక ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలన్నీ సమన్వయంతో పనిచేసి విజయాన్ని సాధించేలా సమష్టి కార్యాచరణ రూపొందించుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో నిర్ణయించారు. నూటికి నూరుశాతం విజయం లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. శనివారం విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఎన్టీఆర్ జిల్లా కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడంపై విస్తృతంగా చర్చించారు. కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, ఆయా డివిజన్లలో ఏ పార్టీకి బలం ఉందనే అంశంపై చర్చించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పార్టీల మధ్య సమన్వయం కొనసాగిస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా కూటమి విజయానికి ఇప్పటి నుంచే సమష్టి కార్యాచరణ అమలు చేయాలని నిర్ణయించారు. గ్రామ, మండల, పట్టణ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా స్థానిక సంస్థల కూటమి సమన్వయకర్త, మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, ఎన్నికల పరిశీలకులు మక్కెన మల్లికార్జున, ఎమ్మెల్యేలు బోండా ఉమా, తంగిరాల సౌమ్య, గద్దె రామమోహన్, శ్రీరామ్ తాతయ్య, కూటమి నాయకులు అడ్డూరి శ్రీరామ్, అమ్మిశెట్టి వాసు, బండి కోమలి, బోలిశెట్టి శ్రీకాంత్, ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్సకు సీఎంఆర్ఎఫ్ అండ






### 64, 30వ డివిజన్ల లబ్ధిదారులకు రూ.10 లక్షల సాయం

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 64, 30వ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు రూ.10,00,417 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. 64వ డివిజన్‌కు చెందిన 12 మంది, 30వ డివిజన్‌కు చెందిన 9 మంది లబ్ధిదారులకు చెక్కులు అందించినట్లు తెలిపారు.

అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని బొండా ఉమా పేర్కొన్నారు. వైద్య చికిత్స ఖర్చుల భారం తగ్గించేందుకు అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సెంట్రల్ నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వైద్య చికిత్సలకు సంబంధించిన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వీలైనంత సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని బొండా ఉమా పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

# సచివాలయ ఉద్యోగుల ధర్నాకు అనుమతి లేదు



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**గామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఈ నెల 27న నిర్వహించతలపెట్టిన ధర్నా, ర్యాలీలు, ఇతర కార్యక్రమాలకు అనుమతులు లేవని డిప్యూటీ పోలీస్ కమిషనర్ గుణ్ణం రామకృష్ణ తెలిపారు. నగరంలో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163, పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉన్నందున అనుమతులు నిరాకరించినట్లు చెప్పారు. ప్రస్తుతం నగరంలో వర్షాలు, వరద ముంపు పరిస్థితులు, వినాయక నిమజ్జనాలు, ఊరేగింపులు, ట్రాఫిక్ నియంత్రణ వంటి విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉన్నారని డీసీపీ తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రజల రాకపోకలకు, శాంతిభద్రతలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనుమతి లేకుండా ధర్నాలు, నిరసనలు, కూడళ్లలో సమావేశాలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు. నిషేధాజ్ఞలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.

# పారిశ్రామిక అభివృద్ధిలో ఏపీ ఛాంబర్స్ పాత్ర కీలకం

## ఎన్టీఆర్ జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కుకు భూమి కేటాయింపునకు సహకరిస్తా : ఎంపీ కేశినేని చిన్ని



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్) అందిస్తున్న సేవలు, చురుకైన పాత్ర అభినందనీయమని విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఏపీ ఛాంబర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు, చాంబర్ సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించారు. పారిశ్రామిక రంగానికి అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడంలో ఏపీ ఛాంబర్స్ చేస్తున్న కృషి కీలకమని చిన్ని పేర్కొన్నారు. ప్రభుత్వం, పరిశ్రమల రంగం పరస్పర సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు

ఎన్టీఆర్ జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపునకు తనవంతు సహకారం అందిస్తానని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. యువతకు కొత్త అవకాశాలు అందుబాటులోకి రావడంతో పాటు ఎంఎస్ఎంఈ రంగం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

విజయవాడ ఉత్సవ్‌లో భాగస్వామ్యం కావాలి

విజయవాడ ఉత్సవ్‌ను ఘనంగా విజయవంతం చేసేందుకు అన్ని వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని ఎంపీ చిన్ని పిలుపునిచ్చారు. వాణిజ్య, పారిశ్రామిక, సాంస్కృతిక, పర్యాటక రంగాలకు చెందినవారు తమవంతు సహకారం అందించాలని కోరారు. విజయవాడ ఉత్సవ్‌ను నగరానికి చెందిన ప్రతి ఒక్కరి ఉత్సవంగా భావించి విజయవంతం చేయాలని అన్నారు.

టెనాలి డబుల్ హార్స్ గ్రూప్‌కు సన్మానం

ఇటీవల 'ఐకానిక్ బ్రాండ్ ఆఫ్ ది ఇయర్--2026' అవార్డు అందుకున్న టెనాలి డబుల్ హార్స్ గ్రూప్ బోర్డు సభ్యుడు, సీఎండీ ఎం. మోహన్ శ్యామ్ ప్రసాద్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఏపీ ఛాంబర్స్‌కు అనుబంధంగా ఉన్న వివిధ సంఘాల అధ్యక్షులను కూడా సత్కరించారు. కొత్తగా సభ్యత్వం పొందిన సభ్యులకు సభ్యత్వ ధ్రువపత్రాలను అందజేశారు.

ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రాధాన్యత

ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపీ చిన్ని తెలిపారు. రాష్ట్రంలోని ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని అన్నారు. విజయవాడకు ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను మరింతగా పరిచయం చేసే కార్యక్రమాల్లో పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ బి. రాజశేఖర్, జనరల్ సెక్రటరీ సుబ్బారావు, కోశాధికారి అక్కయ్య నాయుడు, బోర్డు సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలతో ఐక్యత, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయి







**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి చాప్టర్ సభ్యుల మధ్య క్రీడాస్ఫూర్తి, ఐక్యతను పెంపొందించేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. శనివారం సాయి సందీప్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఫైర్ అండ్ సెక్యూరిటీపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అసోసియేషన్ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం సంతోషకరమని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా సంస్థ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి సేవ చేస్తోందని పేర్కొన్నారు. సేవా దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ సభ్యులను ఆయన అభినందించారు. సభ్యుల మధ్య స్నేహభావం, పరస్పర ఐక్యతను పెంపొందించేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. అమరావతి చాప్టర్ అధ్యక్షుడు కాంతారావు మాట్లాడుతూ 2017లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అమరావతి చాప్టర్ ప్రారంభమైందని తెలిపారు. గత ఏడాది బ్యాడ్మింటన్ పోటీల సీజన్-1 నిర్వహించామని, ప్రస్తుతం సీజన్-2 నిర్వహిస్తున్నామని చెప్పారు. ఫైర్ సర్వీసెస్, సెక్యూరిటీ ఉద్యోగులు, ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాల సరఫరాదారులు అసోసియేషన్‌లో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడం సంస్థ ప్రధాన ఉద్దేశమని, సభ్యుల మధ్య క్రీడాస్ఫూర్తి, ఐక్యత పెంపొందించేందుకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామని కాంతారావు పేర్కొన్నారు.

# మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

## ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపిన నేత : కాంగ్రెస్ నాయకులు

## మాజీ ప్రధాని సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ నేతలు

## పలు చట్టాలు ఆయన హయాంలోనే అమల్లోకి వచ్చాయని వెల్లడి



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**భారత మాజీ ప్రధాని, పద్మవిభూషణ్ స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ప్రదానం చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా ఏపీసీసీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, యూజీసీ చైర్మన్‌గా, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి సేవలందించారని నాయకులు పేర్కొన్నారు. ఆయన పాలనలో ఉపాధి హామీ చట్టం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, గృహహింస నిరోధక చట్టం వంటి పలు చట్టాలు అమల్లోకి వచ్చాయని తెలిపారు. ఆధార్ కార్డులు కూడా ఆయన కాలంలోనే ప్రవేశపెట్టబడ్డాయని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలను అమలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని కొలనుకొండ శివాజీ కొనియాడారు.

# స్థానిక ఎన్నికలకు కూటమి నేతల సమన్వయం



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు 100 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలవబోతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. రాజమండ్రిలో నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని దేవినేని ఉమా పిలుపునిచ్చారు. మండల, నియోజకవర్గ స్థాయిలో నిరంతర సమన్వయం కొనసాగించాలని సూచించారు. స్థానికంగా ఏవైనా సమస్యలు తలెత్తితే నాయకత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంపై సమావేశంలో చర్చించారు. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులు నిర్ణయించారు.

# బధిరుల సమస్యల పరిష్కారానికి చర్యలు



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**ప్రపంచ బధిరుల దినోత్సవం, సంజ్ఞల భాషా దినోత్సవం సందర్భంగా విజయవాడ ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్‌లో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. బధిరులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. సుమారు 200 మంది బధిరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వారి సమస్యలు, అవసరాలను గుర్తించి ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. బధిరుల హక్కులు, అవసరాలపై సమాజంలో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇద్దరికి టచ్‌ఫోన్లు, ఐదుగురికి వినికిడి యంత్రాలను అందించారు. మొత్తం రూ.50 వేల విలువైన ఉపకరణాలను లబ్ధిదారులకు అందజేశారు.

# పోషకాహారంతో ఆరోగ్యవంతమైన సమాజం







**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**జిల్లాలో 9వ జాతీయ పోషణ మాసం, అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా విజయవాడ మేరీస్టెల్లా కళాశాలలో జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార బాలికలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులు సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో పోషకాహారానికి కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు. గర్భిణీలు తమ సమీప అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకుని అక్కడి నుంచి అందించే పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 292 క్రిష్ణా సోమవారం 28- 09 - 2026 పేజిలు : 4 వెల. 2



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## విద్యుత్ పనుల్లో ప్రమాదం.. కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

### మృతుడి కుటుంబానికి న్యాయం చెయ్యాలని బంధువుల డిమాండ్



**ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దాములూరు గ్రామంలో ఆదివారం ఉదయం విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుని జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన దుంబి సింకు (33) అనే కాంట్రాక్ట్ కార్మికుడు మృతి చెందినట్లు సమాచారం. ఉదయం 11 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విద్యుత్ లైన్ పనుల సమయంలో లైన్‌మన్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని నిమ్రా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రమాదం అనంతరం విద్యుత్ శాఖ నుంచి ఎలాంటి సహాయం అందలేదని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడి బంధువులు కోరుతున్నారు.

## బధిరుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకారం




**ఏపీ,విజయవాడ,సెప్టెంబర్ 26(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ప్రపంచ బధిరుల దినోత్సవం, సంజ్ఞల భాషా దినోత్సవం సందర్భంగా విజయవాడ ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్‌లో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బధిరుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. బధిరులు సమాజంలో సమాన అవకాశాలతో ముందుకు సాగేందుకు అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో సుమారు 200 మంది బధిరులు పాల్గొన్నారు. ఇద్దరికి టచ్ ఫోన్లు, ఐదుగురికి వినికిడి యంత్రాలు కలిపి రూ.50 వేల విలువైన ఉపకరణాలను అందజేశారు. బధిరుల హక్కులు, సంక్షేమ పథకాలు, అవసరమైన సహాయంపై అవగాహన కల్పించారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడమే లీగ్ ఉద్దేశం:మండవ రవి




**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల:నోముల నరసయ్య** పల్నాడు ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహించేందుకే మాచర్ల ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నట్లు లీగ్ చైర్మన్ మండవ రవి తెలిపారు.ఆదివారం మాచర్ల పట్టణంలోని కళ్యాణ మండపంలో లీగ్ లో పాల్గొనే 8 టీం సభ్యులను పరిచయం చేశారు.ఈనెల 30వ తేదీ నుండి లీగ్ మ్యాచులు ప్రారంభమవుతాయని దసరా ముందు రోజు ఫైనల్ మ్యాచ్ నిర్వహించే విధంగా షెడ్యూల్ రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నాయకులు హాజరవుతారని తెలిపారు.

# 28న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## కార్యక్రమంలో పాల్గొనున్న జిల్లా శాఖలకు చెందిన అధికారులు

## ప్రజ సమస్యలు పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలి

### –జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఏపీ,విజయవాడ: సెప్టెంబర్ 27(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** జిల్లా ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిలో భాగంగా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను సెప్టెంబర్ 28 సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించే సమయంలో పేరు, పూర్తి చిరునామా, మొబైల్ నంబర్‌తో పాటు సమస్యకు సంబంధించిన సమగ్ర వివరాలను స్పష్టంగా పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సమస్యకు సంబంధించిన ఆధార పత్రాలు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లను అర్జీతో పాటు జతచేయాలని తెలిపారు. ఇప్పటికే ఇదే సమస్యపై గతంలో ఫిర్యాదు చేసిన వారు తమ పాత అర్జీ రశీదు/ఫిర్యాదు రసీదును వెంట తీసుకురావాలని సూచించారు. దీనివల్ల పాత ఫిర్యాదు వివరాలను పరిశీలించి, తదుపరి చర్యలను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పరిష్కార ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.



కలెక్టరేట్‌కు వ్యక్తిగతంగా హాజరై అర్జీ సమర్పించలేని ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న 1100 టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్జీల స్వీకరణ ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తమ ప్రాంతానికి సమీపంలోని సంబంధిత కార్యాలయాలను ప్రజలు సంప్రదించి సమస్యలను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# మర్డర్ మిస్టరీ ని 9 రోజుల్లో ఛేదించిన ఇబ్రహీంపట్నం సీఐ అండ్ టీమ్..

### ఏఐ, సీసీ కెమెరాలు, సోషల్ మీడియా ఆధారాలతో మృతురాలి గుర్తింపు.. ప్రధాన నిందితుడి అరెస్ట్



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇబ్రహీంపట్నం లోని వీటీపీఎస్ కూలింగ్ వాటర్ కెనాల్‌లో మహిళ మృతదేహ భాగాలు లభ్యమైన హత్య కేసును పోలీసులు 9 రోజుల్లో ఛేదించారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఐపీఎస్ ఆదేశాల మేరకు, పశ్చిమ జోన్ డీసీపీ జి. రామకృష్ణ పర్యవేక్షణలో, పశ్చిమ డివిజన్ ఏసీపీ ఎన్.ఎస్.వి.కె. దుర్గారావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ ఎ. సుబ్రహ్మణ్యం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ, సీసీ కెమెరాలు, సోషల్ మీడియా సహకారంతో మృతురాలిని గుర్తించి ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ అధికారులు తెలిపారు. ఈ నెల 18న ఎన్‌టిటీపీఎస్ కూలింగ్ వాటర్ కెనాల్‌లో మృతదేహం తేలుతూ కనిపించడంతో ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డ్రోన్లు, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాల సహాయంతో గాలింపు చేపట్టి మృతదేహ భాగాలను గుర్తించారు. చేతిపై ఉన్న నెమలి పింఛం టాటూ, దుస్తులు, ఇతర ఆధారాల ఆధారంగా సోషల్ మీడియాలో సమాచారాన్ని సేకరించారు. సీసీ కెమెరాల పరిశీలన, మిస్సింగ్ కేసుల వివరాలు, టాటూ సెంటర్లలో విచారణ తదితర మార్గాల ద్వారా మృతురాలిని ఏలూరు జిల్లాకు చెందిన కర్రి దుర్గ అలియాస్ కల్యాణి (29)గా గుర్తించారు. బాబు, డబ్బుల వ్యవహారంలో ఏర్పడిన వివాదాల నేపథ్యంలో సెప్టెంబర్ 17న విజయవాడ భవానీపురానికి చెందిన షేక్ షఫీ (46) ఆమెను హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని ముక్కలుగా చేసి కూలింగ్ కెనాల్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో పడేసినట్లు పేర్కొన్నారు. షఫీని అరెస్ట్ చేయగా, హత్యకు సహకరించిన షేక్ అబ్దుల్లా అలియాస్ దుర్గారావు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు ఛేదింపులో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి:ఎమ్మెల్యే జూలకంటి




ఎమ్మెస్‌ఎంఈ పార్కులను యువత సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.ఆదివారం మాచర్ల పట్టణంలో ఆయన మాట్లాడుతూ...నాగార్జునసాగర్ ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తున్నామని మండాది వద్ద ఇండస్ట్రియల్ పార్కు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.రాయవరం జంక్షన్ లో ఇండస్ట్రియల్ పార్కు ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు.

## మాచర్ల:సెలవు రోజు కొనసాగుతున్న బ్యాంకింగ్ సేవలు



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల:నోముల నరసయ్య** డిమాండ్ల సాధన కొరకు ఈనెల 28,29,30 తేదీలలో సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆదివారం పని దినంగా కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించడంతో ఆదివారం మాచర్ల పట్టణంలోని బ్యాంకులలో లావాదేవీలు కొనసాగాయి.గ్రామీణ ప్రాంత ప్రజలకు సరైన అవగాహన సమాచారం లేకపోవడంతో గ్రామీణ ప్రాంత ఖాతాదారులు కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.కనిపించలేదు.పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన వ్యాపార వర్గాలకు చెందిన వారే లావాదేవీలు కొనసాగిస్తూ బ్యాంకులలో కనిపించారు.

## ఘనంగా రామన్నపేట లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను రామన్నపేట మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనతో పాటు చేనేత, పద్మశాలి సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.
అనంతరం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బాపూజీ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, అధ్యక్షులు ఈడెం శ్రీనివాసరాధా, మాజీ డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్, పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి, కార్యదర్శి నాగభూషణం, మండల చేనేత సహకార సంఘాల అధ్యక్షుడు పెండం వేణు, వరం సుధాకర్, వనం కిష్టయ్య, వనం చంద్రశేఖర్, గంజి అశోక్, రచ్చ దయాకర్, గంజి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేలపట్లలో ఉత్సాహంగా 5 కిలోమీటర్ల పరుగు పందెం

### విజేతలకు మెడల్స్ ప్రదానం చేసిన సర్పంచ్ వసంత నాగేష్ గౌడ్



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27: గ్రామీణ ప్రాంత యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, మంచి ఆరోగ్య అలవాట్లను పెంపొందించుకోవాలని నేలపట్ల గ్రామ సర్పంచ్ వసంత నాగేష్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో దబ్బటి రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం యువకుల కోసం 5 కిలోమీటర్ల పరుగు పందెం పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి పరుగు పందాన్ని ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ జీవితంలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. యువత సన్మార్గంలో పయనిస్తూ, ప్రతిరోజు ఉదయం పూట ఐదు కిలోమీటర్లు నడవడం లేదా పరుగెత్తడం లాంటి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. అనంతరం పోటీలో ఉత్సాహంగా పాల్గొని గెలుపొందిన యువకులకు, ప్రతిభ చూపిన వారందరికీ మెడల్స్ ప్రధానం చేసి అభినందించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చిన్నం బాలరాజ్, కార్యక్రమ నిర్వాహకులు దబ్బటి రాములు గౌడ్, గ్రామ ప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఆస్తి వివాదం.

క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27: నగరంలోని కూకట్‌పల్లిలో ఆస్తి వివాదం కుటుంబంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆల్విన్ కాలనీలో బ్యాంకు ఉద్యోగం చేస్తూ తన తల్లితో కలిసి నివసిస్తున్న నాగార్జున.. తన అన్న, వదిన, ఆమె సోదరుడి నుంచి నాలుగేళ్లుగా వేధింపులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపించారు. ఆస్తి వివాదం కారణంగా తనపై మాత్రమే కాకుండా పక్షవాతంతో బాధపడుతున్న తన తల్లిపైనా పలుమార్లు భౌతిక దాడులు జరిగినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా ఆస్తి కోసం తన అన్న తనపై.. తల్లిపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డు అయినట్లు తెలుస్తోంది. ఇంట్లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో దృశ్యాలు ప్రస్తుతం కలకలం రేపుతున్నాయి.గతంలోనూ తమపై పలుమార్లు దాడులు జరిగాయని నాగార్జున ఆరోపిస్తున్నారు. ఈ దాడుల్లో తాను గాయపడినట్లు, అందుకు సంబంధించిన ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. కుటుంబ సభ్యుల వేధింపులతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్న తల్లిపై కూడా దాడులు జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని నాగార్జున ఆరోపించారు. తమకు న్యాయం చేయడంతో పాటు దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరుతున్నారు. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, ఇరువైపుల వాదనలు మరియు పోలీసుల అధికారిక స్పందన తెలియాల్సి ఉంది.



# రైతు కూలీల బహిరంగ సభకు కదలిరండి

## రేపు ఖమ్మంలో మహాప్రదర్శన.. బహిరంగ సభ

క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27: అఖిలభారత రైతు కూలీ సంఘం నాలుగో జాతీయ మహాసభల సందర్భంగా సెప్టెంబర్ 28న ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న మహాప్రదర్శన, బహిరంగ సభకు రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆ సంఘం తిరుమలాయపాలెం మండల అధ్యక్ష, కార్యదర్శులు గొర్రెపాటి వీరస్వామి, అచ్చా ఉప్పలయ్య పిలుపునిచ్చారు. రైతులు, రైతు కూలీల సమస్యలపై దేశవ్యాప్తంగా సాగుతున్న పోరాటాలను మరింత బలోపేతం చేసేందుకు జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం, పంటలకు గిట్టుబాటు ధరలు, రైతు కూలీలకు ఉపాధి, కూలి రేట్ల పెంపు, వ్యవసాయానికి అవసరమైన ఎరువులను సకాలంలో అందించడం, రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవడం వంటి డిమాండ్లపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని 16 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొంటున్న జాతీయ మహాసభలకు ఖమ్మం వేదిక కావడం గర్వకారణమన్నారు. రైతు కూలీల హక్కుల కోసం నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేసేందుకు తిరుమలాయపాలెం మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.



కదలిరండి.. కదలిరండి..
ఖమ్మం రైతు కూలీల బహిరంగ సభకు కదలిరండి!

## కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి. వేణుగోపాల్, సినీ నటుడు వరుణ్ తేజ్

### పూర్ణకుంభంతో ఘన స్వాగతం.. ప్రత్యేక పూజలు, తీర్థప్రసాదాలు అందజేత



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి. వేణుగోపాల్, ప్రముఖ సినీ నటుడు వరుణ్ తేజ్ ఆదివారం సందర్శించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనా రెడ్డి న్యాయమూర్తి ఈ.వి. వేణుగోపాల్‌కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి శ్రీ ఆంజనేయస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు, శేషవస్త్రాన్ని అందజేశారు.
అనంతరం ప్రముఖ సినీ నటుడు వరుణ్ తేజ్ కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే భూమిపై పలువురికి అగ్రిమెంట్లు.. ఏడుగురిపై కేసు

క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27: కంగ్టి మండలం ముకుంద నాయక్ తండా శివారులో ఒకే భూమిని పలువురికి విక్రయించేందుకు అగ్రిమెంట్లు చేసి డబ్బులు తీసుకున్నారనే ఫిర్యాదుతో ఏడుగురిపై కంగ్టి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ముకుంద నాయక్ తండాకు చెందిన రాజు రాథోడ్, ఆడే రవీందర్, ఆడే చవాన్ రాజ్ మధ్యవర్తులుగా, ఆడే దేవీసింగ్, శంకర్, పండరి, పుండ్లిక్‌లు పట్టాదారులుగా పేర్కొంటూ కరీంనగర్‌కు చెందిన కోలా రమేష్‌కు సర్వే నంబర్ 99లోని 8.10 ఎకరాల భూమిని విక్రయించేందుకు గత ఏడాది జూలైలో అగ్రిమెంట్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ నుంచి రూ.31 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకుని, అనంతరం స్లాట్ బుక్ చేసినప్పటికీ రిజిస్ట్రేషన్ చేయకుండా వివిధ కారణాలతో కాలయాపన చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.భూమి వివరాలను పరిశీలించిన రమేష్‌కు, తనతో అగ్రిమెంట్ చేయడానికి ముందే అదే భూమిపై హైదరాబాద్‌కు చెందిన మరికొందరితో మరో రెండు అగ్రిమెంట్లు చేసి డబ్బులు తీసుకున్న విషయం తెలిసిందని తెలిపారు.







దీంతో రమేష్ కంగ్టి పోలీసులను ఆశ్రయించగా, ఫిర్యాదు ఆధారంగా ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్ మండలాల పరిధిలో ఒకే భూమిని పలువురికి అగ్రిమెంట్ చేసిన ఘటనల్లో బాధితులు పోలీసులను ఆశ్రయించాలని అధికారులు సూచించారు. ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కల్హేర్‌లో ఉల్లాస్ సాక్షరతా పరీక్ష విజయవంతం




క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:కంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉల్లాస్ -- నవ భారత సాక్షరతా కార్యక్రమం కింద నిర్వహించిన సాక్షరతా



పరీక్ష సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరిగింది. సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలంలో 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి 870 మంది పరీక్ష రాశారు. ఈ సందర్భంగా ఏపీఎం వంశీకృష్ణ కృష్ణాపూర్ వీవోను, డీపీఎం మల్లేశం నాగ్ధార్ వీవోను సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. సీసీలు కల్పన, బేబీ, రాములు, సమత తమకు కేటాయించిన క్లస్టర్ గ్రామాల్లో పాల్గొని పరీక్ష సజావుగా జరిగేలా పర్యవేక్షించారు. వీవోల సమన్వయం, క్షేత్రస్థాయి సిబ్బంది సహకారంతో ఉల్లాస్ సాక్షరతా పరీక్షను విజయవంతంగా నిర్వహించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం

## -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక న్యాయం, సమానత్వం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సంగారెడ్డిలోని ఫ్రూట్ రీసెర్చ్ స్టేషన్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని, ఆయన ఆశయాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ కూన వనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, వివిధ బీసీ, పద్మశాలి, వడ్డెర, విశ్వబ్రాహ్మణ, వీరశైవ లింగాయత్, కుమ్మరి, కల్లుగీత కార్మిక సంఘాల ప్రతినిధులు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్, అధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు










క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:టీజీఎస్ఆర్టిసి కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో వారాంతాల్లో ప్రత్యేక టూర్ ప్యాకేజీలలో భాగంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ ఒక ఘటనలో తెలిపారు. వచ్చేనెల 1వ తేదీ గురువారం రోజున గానుగాపూర్ యాత్ర, 2వ తేదీ శుక్రవారం రోజున భద్రాచలం మరియు జోగులాంబ యాత్రల కై ప్రత్యేక బస్సులు వెళుతున్నట్లు డిపో మేనేజర్ వి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 3 రోజుల గానుగాపూర్ యాత్రలో గానుగాపూర్, పండరీపూర్, తుల్జాపూర్, కోలాపూర్ పుణ్యక్షేత్రాల దర్శనం సూపర్ లగ్జరీ బస్సుతో ఉంటుందన్నారు టికెట్ ధర ఒక్కరికి ?3500. అలాగే 2 రోజుల భద్రాచలం మరియు 3 రోజుల జోగులాంబ టూర్ ప్యాకేజీలలో పలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల దర్శనం మెట్రో డీలక్స్ బస్సుతో ఉంటుందన్నారు. టికెట్ ధర ప్రతి ఒక్కరికి ?2000. భోజన వసతి ఖర్చులు ప్రయాణికులవే. ప్రయాణికులు భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు
ముందస్తు రిజర్వేషన్ కై 9603549388 సంప్రదించగలరని కోరారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27: తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కస్తూరిబజార్‌లోని అప్పం వీరయ్య మెమోరియల్ పద్మశాలి సంఘ భవనంలో బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కో-ఆపరేటివ్ అధికారి కనిగిరి శ్రీరామ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంతోపాటు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో బాపూజీ నిస్వార్థంగా పోరాడారని తెలిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం అనుభవించారని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వృద్ధాప్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారని పేర్కొన్నారు. మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్న త్యాగశీలి అని కొనియాడారు.
చేనేత కార్మికుల సంక్షేమం కోసం సహకార సంఘాల ఏర్పాటుకు బాపూజీ విశేషంగా కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక తెలంగాణ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాపూజీ జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

పద్మశాలి యువసేవా సమన్వయకర్త పున్న వెంకన్న ఆధ్వర్యంలో ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బాపూజీ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినవారితోపాటు పట్టణ స్థాయి పోటీల్లో విజేతలైన మొత్తం 24 మంది విద్యార్థులకు రూ.20 వేల నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. పట్టణ స్థాయిలో బి.రేణుశ్రీ (పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్) ప్రథమ, కె.హరిప్రియ (ప్రభుత్వ పాఠశాల నంబర్ 2) ద్వితీయ, ఎస్‌డీ సబియా (ప్రభుత్వ పాఠశాల నంబర్ 1) తృతీయ స్థానాల్లో నిలిచారు.కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అధికారి వినోద్ కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.పురస్కారాలు అందుకున్న ముగ్గురు పద్మశాలి ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గండూరి రమేష్, నాగుల శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ, యేలే సత్యనారాయణ, యలగందుల, దూలం నగేష్, సుదర్శన్, చిలువేరు నరసింహారావు, కడారి బిక్షం, యలగందుల సాయి, కనుకుంట్ల శారదాదేవి, గోడిశాల వెంకటేశ్వర్లు, బాల్నే క్రాంతి, మిరియాల సుధాకర్, కొంగరి ఉపేందర్, చిదిరాల శోభ పాల్గొన్నారు

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి




క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జి. అంజయ్య, కార్యదర్శి ఎం. మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జి. అంజయ్య ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ నేతగా కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజల హక్కుల కోసం, తెలంగాణ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా పోరాడారని తెలిపారు. నిస్వార్థ ప్రజాసేవకు, విలువలతో కూడిన రాజకీయ జీవితానికి ఆయన జీవితం గొప్ప ఆదర్శమని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, సీనియర్ సిటిజన్లు, పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు.

# పీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎంపీ షెట్కర్



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:నారాయణఖేడ్ మండలం మద్వార్ గ్రామానికి చెందిన పుల్కంటి జైపాల్ కుటుంబానికి ప్రధానమంత్రి సహాయనిధి ద్వారా రూ.3 లక్షల ఆర్థిక సహాయం మంజూరైంది. జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సహకారంతో మంజూరైన రూ.3 లక్షల చెక్కును ఆదివారం హైదరాబాద్‌లోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ బాధిత కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తమకు ఆర్థిక సహాయం అందేలా సహకరించిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాగరాజ్, ఆకాశం, నాగరాజు, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బస్ భవన్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27: టీజీఎస్ ఆర్‌టీసీ బస్ భవన్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) సిహెచ్. వెంకన్న బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఈడీ వెంకన్న మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, ప్రజా హక్కులు మరియు సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, చూపిన బాట భావితరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తాయని అధికారి వినోద్ కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ విజయపుష్ప, ఎస్ఎల్ఓ కిరణ్, డిప్యూటీ సీపీఎం శిరీష , పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు అధికారి వినోద్ కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.

## ఘనంగా రామన్నపేట లో
# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను రామన్నపేట మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనతో పాటు చేనేత, పద్మశాలి సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.
అనంతరం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బాపూజీ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.
కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, అధ్యక్షులు ఈడెం శ్రీనివాసరాధా, మాజీ డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్, పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి, కార్యదర్శి నాగభూషణం, మండల చేనేత సహకార సంఘాల అధ్యక్షుడు పెండం వేణు, వరం సుధాకర్, వనం కిష్టయ్య, వనం చంద్రశేఖర్, గంజి అశోక్, రచ్చ దయాకర్, గంజి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### అశోక్ సింఘాల్ సేవలు చిరస్మరణీయం.
### దేశ ప్రగతికి జీవితాన్ని అంకితం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ.

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**దేశ ప్రగతి, ప్రజా సంక్షేమానికి అశోక్ సింఘాల్ తన జీవితాన్ని అంకితం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అశోక్ సింఘాల్ శతజయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రధాని నివాళులర్పించారు.
'పరోపకారార్థమిదం శరీరం' అనే భారతీయ స్ఫూర్తికి సింఘాల్ ప్రతిరూపమని మోదీ అన్నారు. ఆధ్యాత్మికత, సాంస్కృతిక చైతన్యం, సంస్థాగత నిర్మాణంతోపాటు అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ఆయన దశాబ్దాలపాటు కృషి చేశారని తెలిపారు. దేశంలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకునేవారని, ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలిచేవారని పేర్కొన్నారు. 2001 కచ్ భూకంపం సమయంలో సింఘాల్‌తో కలిసి పనిచేసిన అనుభవాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రామజన్మభూమి ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను ప్రస్తావించారు. సామాజిక ఐక్యత, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు.విద్య, ముఖ్యంగా వేద విద్యతోపాటు సంగీతంపై సింఘాల్‌కు ప్రత్యేక ఆసక్తి ఉండేదని మోదీ చెప్పారు. 'ఏకల్ విద్యాలయ' కార్యక్రమంతో ఆయనకు సన్నిహిత సంబంధం ఉండేదని పేర్కొన్నారు. పుస్తక పఠనం, సేవా భావాన్ని యువ కార్యకర్తల్లో పెంపొందించేందుకు ఆయన ప్రోత్సహించేవారని తెలిపారు.అశోక్ సింఘాల్ జీవితం, సేవా స్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని మోదీ అన్నారు. మాతృభూమి, ప్రజా సంక్షేమం కోసం ఆయన కన్న కలలను సాకారం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు

## భువనగిరి ఖిల్లాపై ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం.
### పర్యాటకంలో డిజిటల్ సాంకేతికత, ఏఐ వినియోగించాలి. ఇన్‌చార్జి కలెక్టర్ భాస్కర్‌రావు



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:** పర్యాటక రంగంలో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ)ను విస్తృతంగా వినియోగించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆదివారం భువనగిరి ఖిల్లాపై జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పర్యాటకం ద్వారా చరిత్ర, సంస్కృతి, ప్రకృతి అందాలను ప్రపంచానికి పరిచయం చేయడంతోపాటు స్థానికులకు ఉపాధి, ఆదాయ అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మరిన్ని పర్యాటక గమ్యస్థానాలు, టూరిజం క్లబ్‌లను అభివృద్ధి చేయాలని సూచించారు. ఏఐ, డిజిటల్ మ్యాప్స్, వర్చువల్ టూర్స్, ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా పర్యాటకులకు మెరుగైన సేవలు అందించవచ్చని జిల్లా యువజన, క్రీడల అధికారి ధనంజనేయులు తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు షీల్డులు, మెమెంటోలు అందజేశారు.కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, హెరిటేజ్ కమిటీ సభ్యులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓటు చోరీ చేసి మోసం చేసింది: మంత్రి ఉత్తమ్



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:** బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని దేశం ఎదురు చూస్తోందని పేర్కొన్నారు. నిస్సందేహంగా రాహుల్ ప్రధాని కానున్నారని చెప్పుకొచ్చారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి ఉత్తమ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పేదలకు మంచి క్వాలిటీ సన్నబియ్యాన్ని తాము అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో దేనికి పనికిరాని దొడ్డు బియ్యం అందించారని.. వాటిని అందరూ అమ్ముకునేవారని అన్నారు. దేశంలో చాలా చోట్ల బీజేపీ అధికారంలో ఉందని.. కానీ ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సన్నబియ్యాన్ని కాంగ్రెస్ మాత్రమే అందిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో 90 శాతం మంది పేదలు సన్నబియ్యం తింటున్నారని చెప్పుకొచ్చారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఎందుకు ఇవ్వలేదని మంత్రి ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లాలో మూడు లక్షలపై చిలుకు కొత్త కార్డులు అందిస్తున్నామని స్పష్టం చేశారు. పది లక్షల మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని వెల్లడించారు. ఈ నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తవి లక్ష పైచిలుకు కార్డులు అందించామని తెలిపారు. దీని ద్వారా మూడు లక్షల మంది లబ్ధి పొందుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## రేవంత్.. ఆ ఆధారాలు చూపెట్టు..
# కేటీఆర్ సవాల్



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:** సిరిసిల్ల నియోజకవర్గానికి వస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. అసెంబ్లీలో చేసిన ఆరోపణలను ఆధారాలతో సహా ప్రజల ముందు పెట్టాలని సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డికి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే భూ ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది వేల ఎకరాల భూమిలో రికవరీ చేసినట్లుగా ప్రకటించిన 2400 ఎకరాల ఆధారాలను చూపెట్టాలని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ఎందుకు నిలిపివేశారో చెప్పాలని పట్టుబట్టారు. సిరిసిల్ల నేత కార్మికులకు ఇవ్వాల్సిన రూ.60 కోట్ల పెండింగ్ బకాయిలను ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని అన్నారు. రైతులకు ఎగ్గొట్టిన రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా బకాయిలపై స్పష్టత ఇచ్చాకే సిరిసిల్లలో రేవంత్‌రెడ్డి అడుగు పెట్టాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలు..
## ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా






**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును గుజరాత్‌లోని సబర్మతి స్టేషన్‌లో ఆదివారం కేంద్ర మంత్రి అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో కలిసి ఆయన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అమిత్ షా మాట్లాడుతూ.. డీజిల్ వినియోగాన్ని తగ్గించేందుకు తాము ఎల్ఎన్‌జీతో నడిచే రైలును తీసుకువచ్చామని చెప్పారు. 2015-16లో రైల్వేలు 293 కోట్ల డీజిల్‌ను వినియోగించాయని వెల్లడించారు. 2024-25లో మాత్రం ఇది 108 కోట్ల లీటర్లుగా నమోదైందని వివరించారు. దీన్ని 2030 నాటికి సున్నాకు తగ్గిస్తామని అమిత్ షా తెలిపారు.ఆ తరువాత అమిత్ షా ప్రధాని మోదీ పాలనను ప్రశంసించారు. దేశ రైల్వే వ్యవస్థను ప్రధాని సమూలంగా సంస్కరించారని అన్నారు. అనేక సదుపాయాలు ఆయన కల్పించి, రైల్వేను అభివృద్ధి చేశారని చెప్పారు. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, రాపిడ్ రైల్ సిస్టమ్‌లతో స్టేషన్లను ఆధునీకరించారని పేర్కొన్నారు. హైడ్రోజన్‌తో నడిచే రైలును ప్రారంభించడం మరో అద్భుతమని కొనియాడారు.
కాగా డీజిల్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా ఎల్ఎన్‌జీని (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్) వాడకాన్ని పెంచాలని కేంద్రం భావిస్తోంది. అందుకే ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించింది. ఆ రైలు అటు డీజిల్‌తో, ఇటు ఎల్ఎన్‌జీతో నడుస్తుంది.

## సీజేపీ నిరసనకు వాంగ్‌చుక్ మద్దతు.



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**భారత ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అక్టోబర్ 2న నిర్వహించబోయే నిరసనకు సామాజిక కార్యకర్త, పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ తన మద్దతును ప్రకటించారు. అయితే ఈ కార్యక్రమానికి తాను భౌతికంగా హాజరు కాలేకపోవచ్చని తెలిపారు. దేశ నాయకుల్లో జవాబుదారీతనం పెంచే ఎలాంటి కార్యక్రమానికైనా తన మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి వెన్నెముక లాంటిదని, అటువంటి ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగితే ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంటుందని వాంగ్‌చుక్ ప్రశ్నించారు.

## ఆర్టీసీలో జోరుగా ఎన్నికల ప్రచారం

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ)లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న 12 సంఘాలకు హైదరాబాద్ జంటనగరాల సంయుక్త లేబర్ కమిషనర్, రిటర్నింగ్ అధికారి శనివారం ఎన్నికల గుర్తులు కేటాయించారు. బతుకమ్మ, నిచ్చెన, కత్తెర, బస్సు, బస్సు టైరు, పులి, ధర్మచక్రం, బాణం, నక్షత్రం, చేతిలో కాగడా, గధ తదితర గుర్తులు కేటాయించారు. అక్టోబరు 9న రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరగనుంది. అదే నెల 17న ఫలితాలు ప్రకటిస్తారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనుమతి ఇచ్చినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. గుర్తులు ఖరారు కావడంతో సంఘాలు ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశాయి. సుమారు దశాబ్దకాలం తర్వాత గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతుండటం

## మల్కాజిగిరిఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి నూతన కమిటీ ల నియామకం



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 27:**మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్లబస్తీ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ కమిటీల నియామక సమావేశంలో జాతీయ నాయకులు కేశపాక రామచందర్ మాదిగ, ఎం జె పి రాష్ట్ర నాయకులు మనోహర్,జిల్లా నాయకులు ప్రణయ్ మాదిగ,మల్కాజిగిరి మండల ఇంచార్జ్ బచ్చలకూర స్వామి మాదిగ లు పాల్గొని ఎమ్మార్పీఎస్ మల్కాజిగిరి మండల అధ్యక్షులుగాభోగారం పవన్ కళ్యాణ్, కార్యదర్శిగా నక్క సురేష్, డి సురేష్ నిఖిల్ మిగతా కమిటీ సభ్యులు, ఎంఎస్ పి మండల అధ్యక్షులుగా యు. రామచందర్ మాదిగ, అధికార ప్రతినిధిగా చందర్ లను నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ నూతన కమిటీల నియామకం రాష్ట్ర జాతీయ కమిటీలను నియమించుకొని సంఘాన్ని పటిష్టంగా ఉండేలా నడిపించేందుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా ఉద్యమాలను విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నామని చెప్పారు. ఈనెల 7,8 వ తేదీన అమరావతిలో జరిగే సదస్సులను విజయవంతం చేయడానికి మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.